6MN 5 PG-GNT_6MN 5 PG-GNT.qxd 3/12/2026 1:09 AM Page 1



## రైతుల పేరు చెప్పి జగన్ రెడ్డి అసత్య రాజకీయాలు..

గుంటూరు విద్య మార్చి 11 ప్రభాతవార్త: రైతుల కష్టాలపై రాజకీయాలు చేయొద్దని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాసరి రాజా మాస్టారు జగన్రెడ్డిని హెచ్చరించారు జగన్రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు రైతుల కోసం పనిచేయ కుండా ఇప్పుడు విమర్శలా? అంటూ మండిపాటు గత ఐదేళ్లజగంరెడ్డికి రైతులు గుర్తుకురాలేదు.. ఇప్పుడు రైతన్నల పేరుతో జగన్ రాజకీయ డ్రామాలు వేస్తున్నారు రైతుల్ని మోసం చేసిన చరిత్ర జగన్దనీ దాసరి రాజా మాస్టారు ధ్వజం ఎత్తారు. రాష్ట్రంలో వ్యవసాయం, రైతుల సమస్యలపై ఎమ్మెల్యే వైఎస్ జగన్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరితమైనవని,రైతుల పేరుతో అసత్యాలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించడం జగన్కు అలవాటైపోయిందని రాజా మాస్టారు ఘాటుగా విమర్శించారు. గత ఐదేళ్లలో రైతు భరోసా పేరుతో పెద్ద పెద్ద మాటలు చెప్పిన జగన్, తన పాలనలోనే రైతులకు ఇవ్వాల్సిన అనేక చెల్లింపులను నిలిపివేసిన విషయం రైతులు మరిచిపోలేదని రాజా మాస్టారు అన్నారు.



రైతులకు న్యాయం చేయడంలో కూటమి ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు సాగుతోందని,. గత ప్రభుత్వ కాలంలో రైతు భరోసా పేరుతో రాష్ట్రం రూ.13,500 ఇస్తామని ప్రకటించినప్పటికీ రాష్ట్రం నుంచి కేవలం రూ.7,500 మాత్రమే ఇచ్చి, కేంద్రం ఇచ్చిన రూ.6,000ను కలిపి మొత్తం జగన్రెడ్డి ఇచ్చినట్లుగా ప్రకటించారని ,కూటమి ప్రభుత్వం సంవత్సరానికి రూ.20,000ను మూడు విడతలుగా అందిస్తున్న విషయం జగన్రెడ్డి వైఎస్సీపీ నాయకులు మరచి పోయారని. ఇప్పటికే రెండు విడతలుగా మొత్తం రూ.6,309.44 కోట్లు రైతు కుటుంబాలకు పంపిణీ కూటమి ప్రభుత్వం చేసిందని, ఈ నెల 13వ తేదీన మూడో విడత నిధులు విడుదల చేయనున్నట్లు రాజా మాస్టారు తెలిపారు. పంట బీమా ప్రీమియం చెల్లింపుల విషయంలో జగన్ రెడ్డి వాస్తవాలను పూర్తిగా వక్రీకరిస్తున్నారని,గత ప్రభుత్వ కాలంలో బీమా ప్రీమియంలు చెల్లించకపోవడంతో మూడు సీజన్లకు సంబంధించి రూ.1990.06 కోట్ల ఆర్థికభారం ప్రస్తుత కూటమి ప్రభుత్వంపైపడిందని,ఇటీవల సంభవించిన తుఫానులకారణంగా నష్ట పోయినరైతులకు ఇప్పటికే 25 కోట్లు,34 కోట్లు,310 కోట్లు రైతులకు నష్ట పరిహారం చెల్లించినదని రాజా మాస్టారు అన్నారు. 202526 సంవత్సరానికి ప్రభుత్వం 300 కోట్లు బడ్జెట్లో కేటాయించినప్పటికీ,రైతుల భవిషత్ అవసరాలను దృష్టిలో ఉంచు కుని కూటమి ప్రభుత్వంఇప్పటికే 588 కోట్లు ఖర్చు చేసిందని,201924 మధ్యలో జగన్రెడ్డి ప్రభుత్వం 2140 కోట్ల బడ్జెట్ కేటాయించి కేవలం 1475 కోట్లు మాత్రమే ఖర్చు చేసి, 7700 కోట్లు ఖర్చు చేసినట్లుగా తప్పుడు ప్రచారం చేసుకోవడం జగన్రెడ్డి కేచెల్లిందని రాజామాస్టారు మండిపడ్డారు.

## పెదకాకాని శివాలయ ధర్మకర్తల మండలి సాధారణ సమావేశము

### గోగినేని లీలాకుమార్ ఉపకమీషనరు

గుంటూరు, మర్చి11,ప్రభాతవార్త : పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థాన ధర్మకర్తలమండలి సాధారణ సమావేశము బుధవారము ఉదయం 11.00 గంటలకు నుండి ధర్మకర్తల చైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు అధ్యక్షతన జరిగినదని దేవస్థాన ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. సమావేశము నందలి ఎజెండా అంశములను చైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు మరియు ధర్మకర్తల మండలి సభ్యులు చర్చించి భక్తుల సౌకర్యార్థము ఈ దిగువ తీర్మానములను అమోదించియున్నారని దేవస్థాన ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. భక్తులకు మరింత సౌకర్యములు ఏర్పాటు చేయుటకు మా పాలకమండలి కృషి చేస్తామని ధర్మకర్తల మండలి చైర్మన్ మరియు సభ్యులు తెలిపారు.సమావేశము నందు దేవాలయ అభివృద్ధి పనులలో భాగముగా కనకదుర్గా సదనము ప్రక్కన ఖాళీ స్థలము నందు మినీ ఫంక్షన్ హాల్స్ నిర్మాణము, ఆలయములో ఉన్న కోనేరుకు మరమ్మత్తులు, ప్రసాద పోటు భవన నిర్మాణము, అన్నప్రసాద భవనము ముందు జి.ఐ. పీట్ షెడ్ నిర్మాణము, వాహనపూజలకు జి.ఐ. పీట్ షెడ్ నిర్మాణము, వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా భక్తుల సౌకర్యముగా గ్రీన్ నెట్స్, పాదముల రక్షణ కొరకు కూల్ పెయింట్ వేయుట, పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ ఏర్పాట్లుపై చర్చించి 7 తీర్మానములు ఏకగ్రీవముగా అమోదించినట్లు ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, దేవస్థాన పాలకమండలి చైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు, పాలకమండలి సభ్యులు చేబ్రోలు వెంకట భాస్కర పున్నారావు, కంభంపాటి వెంకయ్య, కొమ్మూరి మల్లికార్జునరావు, భైరపనేని ధనలక్ష్మీ మ్మ, కొండ లత, దూపాటి శివ శంకరరావు, వడ్లమూడి సువర్ణలక్ష్మి మ్మ, వుల్లం రాజేశ్వరి, బండారు మల్లేశ్వరి, వరికూటి వీర సుధాకరరావు, బాణవత్ మంగమ్మ, పాముదుర్తి నాగలక్ష్మి మ్మ, యక్స్ అఫిషియో సభ్యులు పేటేటి ధనమహేశ్వర ప్రసాదు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్యాధికారులకు పక్షవాతం గుర్తింపు- చికిత్సపై శిక్షణ కార్యక్రమం

గుంటూరు, మర్చి 10,ప్రభాతవార్త : ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ సహకారంతో వైద్యాధికారులకు పక్షవాతం గుర్తింపు మరియు చికిత్స పై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. దేశవ్యాప్తంగా పక్షవాతం సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ముందుగా ఆంధ్రప్రదేశ్లో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.పక్షవాతం ప్రపంచవ్యాప్తంగా మరణాలకు మరియు దీర్ఘకాలిక వికలాంగత్వానికి ప్రధాన కారణాలలో ఒకటిగా గుర్తించబడింది. ఇందులో ఎక్కువగా కనిపించే ఇస్కీమిక్ స్ట్రోక్. దీనికి రక్త గడ్డలను కరిగించే థ్రోంబోలిటిక్ చికిత్స అందుబాటులో ఉన్నప్పటికీ, ఈ చికిత్సను లక్షణాలు ప్రారంభమైన మొదటి 4 గంటలలోపు అందించడం అత్యంత కీలకమని నిపుణులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇండియన్ పక్షవాతం అసోసియేషన్, నేషనల్ హెల్త్ మిషన్ సహకారంతో గుంటూరు జిల్లాలోని మెడికల్ ఆఫీసర్లకు ప్రత్యేక శిక్షణ మాడ్యూల్స్ ప్రారంభించింది. జిల్లాలో స్ట్రోక్ కేర్ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఇది మొదటి అడుగు అని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన పెంపు, ఆరోగ్య కార్యకర్తలు మరియు పారామెడిక్స్కు శిక్షణ, సీటీ స్కాన్ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రత్యేక స్ట్రోక్ యూనిట్ ఏర్పాటు, శిక్షణ పొందిన స్ట్రోక్ కేర్ బృందాల ఏర్పాటు వంటి అంశాలపై దృష్టి సారిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ పక్షవాతం అసోసియేషన్ అధ్యక్షురాలు డా. విజయ ఆక్యూట్ బ్రెయిన్ పక్షవాతం గుర్తింపు మరియు నిర్వహణ విధానాలను పవర్ పాయింట్ ప్రదర్శనతో పాటు కేసు ఉదాహరణల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నిసీడ్ జాయింట్ డైరెక్టర్ డా. కె. నరసింగరావు, స్టేట్ నిసీడ్ - హూ కన్సల్టెంట్ డా. రాఘవేంద్ర పటేల్, స్టేట్ నిసీడ్ నోడల్ ఆఫీసర్ మరియు డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ డా. స్వప్న, గుంటూరు జిల్లా డిప్యూటీ డి యమ్ హెచ్ ఓ డా. అన్నపూర్ణ, డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. రోహిణి రత్న శ్రీ, డిస్ట్రిక్ట్ ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ గిరిధర్ కుమార్, తెనాలి జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. టి. సౌభాగ్యవాణి, స్టాఫ్ నర్స్ ఎస్.కే. సత్తార్ పాల్గొన్నారు.

## ఆలస్యంగా ఏఎన్యు బియిడి ప్రాక్టికల్ పరీక్షలు

**- విధులకు హాజరుకాని ఎగ్జామినర్లు- కోఆర్డినేటర్ తనిఖీల్లో బట్టబయలు**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి11, ప్రభాతవార్త: ఏఎన్యు మొదటి విడత బియిడి ప్రాక్టికల్ పరీక్షలు ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. గుంటూరులోని ఏఎల్ బియిడి కళాశాలకు చెందిన ఫిజికల్ సైన్స్, మాథమాటికల్ సైన్స్ బోర్డులు వర్సిటి నిర్ధేశించిన సమయానికి ప్రారంభం కాలేదు. ఈ బోర్డులకు నియమించిన ఎక్స్టర్నల్ ఎగ్జామినర్లు విధులకు హాజరుకాకపోవడంతో పరీక్షలు ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. పరీక్షలు ఆలస్యంపై పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య ఎం.సుబ్బారావు స్పందించారు. ఆ వివరాలను ఆయన వెల్లడిస్తూ గుంటూరులోని పరీక్షల కేంద్రాలను తనిఖీ చేయగా పరీక్షలు ఆలస్యం అయినట్లు తెలిపారు. ఆర్విఆర్ బియిడి కళాశాలకు చెందిన ఫిజికల్ సైన్స్, మాథమాటికల్ సైన్స్ లెక్చరర్లను ఏఎల్ బియిడి కళాశాలలో పరీక్షల బోర్డులకు ఎక్స్టర్నల్ ఎగ్జామినర్లుగా నియమించామని వారు విధులకు గైర్హాజరు కావడంతో పరీక్షలు ఆలస్యంగా ప్రారంభమయ్యాయని ఆచార్య సుబ్బారావు తెలిపారు. వెంటనే నర్సరావుపేటలోని కోడెల శివప్రసాదరావు బియిడి కళాశాల కు చెందిన లెక్చరర్లను నియమించి పరీక్షలను నిర్వహించామని పేర్కొన్నారు. అనంతరం సిమ్స్, హిందూ కళాశాలల్లో జరుగుతున్న ప్రయోగ పరీక్షలను తనికీచేశారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులను ఇబ్బంది పెడితే తగు చర్యలు తీసుకుంటామని సుబ్బారావు పేర్కొన్నారు.

## అవగాహన సదస్సు

గుంటూరు క్రైమ్,మార్చి11,ప్రభాతవార్త: గుంటూరు జిల్లా నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్విఆర్ జెసి కాలేజీలో సైబర్ క్రైమ్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ షేక్ నిషార్ భాష ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ సిబ్బంది సహా మొత్తం 100 హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ షేక్ నిషార్ భాష మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా జాబ్ స్కామ్లు, ఏటీఎం కార్డ్ ఫ్రాడ్లు, ఫేక్ లింక్ల ద్వారా డేటా దొంగిలింపు, ఓటీపీ ఫ్రాడ్ వంటి మోసాల గురించి వివరించారు. అలాగే సోషల్ మీడియా,ఇంటర్నెట్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా తెలియజేశారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు డిజిటల్ ప్రపంచంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా తమ కాలేజీలో ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కి ప్రిన్సిపాల్ ధన్యవాదాలు తెలిపారు.

## ఇంజనీరింగ్ విభాగంలో ముగిసిన అంతర్యుద్ధం..!

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి11, ప్రభాతవార్త: ఏఎన్యు ఇంజనీరింగ్ సెక్షన్లో 10రోజుల అంతర్యుద్ధం బుధవారంతో ముగిసింది. ఒకరి శాఖలోకి మరొకరు రావడమే ఇందుకు కారణంగా ఉంది. ప్రస్తుతం వర్సిటీలో ఛీఫ్ ఇంజనీర్తో పాటు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఇద్దరు, అసిస్టెంట్ ఇంజనీర్లు 4 వరకు ఉన్నారు. కొద్ది రోజుల క్రితం ఒక డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగ విరమణ చేశారు. ఆయనకింద ట్రాన్స్ఫోర్ట్, వాటర్సప్లై విభాగాలు ఉన్నాయి. ఇప్పుడు ఆ శాఖలను ఎవరికి కేటాయించాలనే విషయంలో అధికారుల మధ్య సఖ్యత కొరవడినట్లు తెలిసింది. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా ఉన్న వారిలో ఒకరు సివిల్, మరొకరు ఎలక్ట్రికల్ విభాగాలను పర్యవేక్షిస్తున్నారు. దీంతో 9రోజులుగా ఆ విభాగాలు ఏఇ ల పర్యవేక్షణలోనే ఉన్నాయి. ఇంజనీరింగ్ పనుల విషయంలో కూడా ఒక క్రమపద్ధతి లేకపోవడం గమనార్హం. ఎవరికి

# అమరావతి వార్త



## నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

**: కమిషనర్ కె మయూర్ అశోక్**

గుంటూరు కార్పొరేషన్, మార్చి 11 ( ప్రభాతవార్త ) : గుంటూరు నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నగర కమిషనర్ కే మయూర్ అశోక్ వెల్లడించారు. నగర పర్యటనలో భాగంగా బుధవారం పలు ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. పారిశుధ్య విభాగం అధికారులతో పాటు ఇంజనీరింగ్ విభాగం అధికారులను మమేకం చేస్తూ నగరాభివృద్ధి తో పాటు, నగర పరిశుభ్రతపై సంబంధిత విభాగాల అధికారులకు పలు సలహాలతో పాటు సూచనలు ఇచ్చారు. రోడ్లపై, డ్రైన్ల లో నిరక్ష్యంగా వ్యర్థాలు వేసే వారిని గుర్తించి భారీ స్థాయిలో అపరాధ రుసుము వసూలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గుంటూరు నగరం స్వచ్ఛ సర్వేక్షన్లో భాగంగా ర్యాంకు సాధించాలంటే నగరాన్ని క్లీన్ అండ్ హెల్దీ నగరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ పర్యటనలో అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### గుంటూరు కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ విభాగంలో

## రెండో రోజు కొనసాగిన ఏసీబీ అధికారుల తనిఖీలు

*అర్ధరాత్రి 12 గంటల వరకు కొనసాగుతాయని చెప్పిన అధికారులు*

*ప్రభుత్వానికి ఆర్థిక నష్టంపై కొనసాగిన విచారణ*

*ఫీల్డ్లోకి వెళ్లి అనధికారిక కట్టడాలను గుర్తించామన్న ఏసీబీ ఏ ఎస్ పి మహేంద్ర మాత్రే*

*ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామన్న ఏసీబీ అధికారులు*



గుంటూరు కార్పొరేషన్, మార్చి 11 ( ప్రభాతవార్త ) : గుంటూరు కార్పొరేషన్ లోని టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు రెండో రోజు అంటే బుధవారం కూడా తనిఖీలు నిర్వహించారు. అర్ధరాత్రి 12 గంటల వరకు రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి పూర్తిస్థాయి నివేదిక ప్రభుత్వానికి సమర్పించనున్నట్టు గుంటూరు రేంజి ఏసీబీ ఏ ఎస్ పి, సిఐలు వెల్లడించారు. ప్రభుత్వానికి జరుగుతున్న నష్టంపై ఈ తనిఖీలు గత రెండు రోజులుగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వానికి ఆర్థికంగా నష్టం జరుగుతుందని భవన నిర్మాణాలు సంబంధించి చెల్లించాల్సిన ఫీజులు చెల్లించడం లేదని, అనుమతి ప్లాన్ భవన నిర్మాణానికి తీసుకున్న విధంగా కాకుండా విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారని, జీరో ప్లాన్ ప్రభుత్వానికి ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ప్లాన్ తీసుకోకుండానే అనధికారిక కట్టడాల నిర్మాణం పై , ఇటువంటి అనేక ఫిర్యాదులపై ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇతడికి నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. ఈ తనిఖీలలో భాగంగా ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి ఫీల్డ్ స్థాయిలోకి వెళ్లి భవన నిర్మాణానికి సంబంధించిన కొలతలు, బిల్డింగ్ నిర్మాణాల కోసం తీసుకున్న ప్లాన్లు, అక్రమ కట్టడాలు, ప్లాన్ లేకుండా ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి గుంటూరు నగరంలో పది ప్రాంతాలలో ప్రత్యక్షంగా తమ టీం సిబ్బందితో వెళ్లి పరిశీలించడం జరిగిందని ఏసీబీ గుంటూరు రేంజి ఏఎస్పి మహేంద్ర మాత్రే వెల్లడించారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన కాంపౌండింగ్ ఫీజు సైతం చెల్లించటం లేదని తమ పరిశీలనలో తేలిందన్నారు. ఇటువంటి అనేకమైన సంఘటనలకు సంబంధించి భవిష్యత్తులో తమ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అదేవిధంగా లంచాల కోసం అధికారులు ఇబ్బందులు పెడుతున్న, ఇటువంటి అవకతవకలకు పాల్పడి ప్రభుత్వానికి అధికంగా నష్టం చేసే విధంగా పాల్పడే అధికారులపై ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయాలని స్పష్టం చేశారు. అర్ధరాత్రి 12 గంటల వరకు ఈ తనిఖీలు పూర్తయ్యాక పూర్తిస్థాయిలో తమ టీం సిబ్బంది నివేదికను ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని వెల్లడించారు.

### చెరుకుపల్లి మండలంలో జోరుగా

## అక్రమ మద్యం విక్రయాలు పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు

చెరుకుపల్లి, మార్చి 11, ప్రభాతవార్త : బెల్ట్ షాపులను నిర్వహిస్తే కఠినమైన చర్యలు తప్పవని ప్రభుత్వం హెచ్చరిస్తున్నప్పటికీ సంబంధిత ఎక్సైజ్ అధికారుల ప్రోద్బలంతో మండలంలో బెల్ట్ షాపులు జోరుగా సాగుతున్నాయి. ప్రభుత్వ లైసెన్స్ ద్వారా మండలంలోని 16 గ్రామపంచాయతీల పరిధిలో 7 మద్యం షాపులు ఉన్నప్పటికీ వాటికి అనుబంధంగా ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తుండడం గమనార్హం. ప్రభుత్వ లైసెన్సు పొందిన షాపులు ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు నిర్వహిస్తున్నప్పటికీ వీటికి అనుబంధ బెల్ట్ షాపులు 24 గంటలు సైతం మందుబాబులకు సేవలు కొనసాగించడం ప్రభుత్వంపై తీవ్ర విమర్శలకు దారి తీస్తుంది. బెల్టు షాపులు కారణంగా రాత్రి పగలు



అనే తేడా లేకుండా మందు బాబులకు మద్యం 24 గంటలూ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటుంది. క్వార్టర్ బాటిల్ కు ఎమ్మార్పీ కన్నా 20 రూపాయలకు పైగా అక్రమ బెల్ట్ షాపుల్లో అక్రమంగా మందు బాబుల నుండి వసూలు చేస్తున్నారంటే బెల్టు షాపుల నిర్వహణ ఎంత లాభదాయకంగా ఉందో ఇట్టే అవగతమవుతుంది. ఒక్కో బెల్ట్ షాపు ద్వారా రోజుకు 5,000 రూపాయల నుండి 20,000 రూపాయల వరకు అక్రమ మద్యం వ్యాపారం చేస్తూ మద్యం షాపుల నిర్వాహకులు అక్రమంగా అధిక లాభాలు గడిస్తున్నారు. మండలంలోని ఏడు షాపుల నిర్వాహకులు సిండికేట్ గా ఏర్పడి వారి యొక్క షాపులు పరిధిలో బెల్ట్ షాపులకు ఎక్సైజ్ శాఖ అధికారుల ద్వారా అనధికార అనుమతులు ఇప్పించడం విశేషం. ఇందుకుగాను ఎక్సైజ్ శాఖ అధికారులకు నెలవారీగా లక్షల రూపాయల్లో మామూలు అందుతున్నాయని విమర్శలు సైతం వినిపిస్తున్నాయి. ఎక్కడన్నా మారుమూల సారాయి కాస్తున్నారనే సమాచారాన్ని సైతం గుర్తించే ఎక్సైజ్ శాఖ అధికారులు ఇన్ని గ్రామాల్లో ఇంత బహిరంగంగా బెల్ట్ షాపుల ద్వారా అక్రమ మద్యం విక్రయాలకు పాల్పడుతుంటే ఎక్సైజ్ అధికారుల పాత్ర లేకుండా ఇదంతా జరుగుతుందా.....? వారికి నెలవారి అధిక మొత్తంలో మామూలు అందకుండా వీటి నిర్వహణ సాధ్యమేనా....? అని యావత్ ప్రజానీకం, మందుబాబులు సైతం విమర్శిస్తున్నారు. బెల్ట్ షాపుల కారణంగా మద్యం సేవించేవారు ఎప్పుడు పడితే అప్పుడు మద్యం కొనుగోలు చేసి సేవిస్తున్నారు. తద్వారా అసాంఘిక కార్యకలాపాలకు మరియు రోడ్డు ప్రమాదాలకు సైతం గురవుతున్నారు. ఈ మధ్యకాలంలో రాత్రి సమయాల్లో పలు గ్రామాల్లో జరిగిన దొంగతనాలు చేసిన వ్యక్తులు గాని రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందిన యువకులు గాని మద్యం మత్తులో ఉండడం బెల్ట్ షాపులు ద్వారా మద్యం అమ్మకాలు కూడా ఒక ప్రధాన కారణంగా చెప్పవచ్చు. బెల్ట్ షాపుల ద్వారా ఎప్పుడు పడితే అప్పుడు ఎంత పడితే అంత మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదాలకు సైతం కారణం అవుతుంది. మద్యానికి బానిసైన మరికొందరు దొంగతనాలకు సైతం పాల్పడుతుండడం బెల్ట్ షాపుల నిర్వహణ ప్రభావం ఉందనటంలో ఎంత మాత్రం అతిశయోక్తి కాదు. అంతేకాదు బెల్ట్ షాపుల ద్వారా విచ్చలవిడిగా మద్యం విక్రయాలు రోజువారి కూలీనాలీ పనులు చేసుకునేవారి కాపురాల్లో సైతం తీవ్ర కుటుంబ ఆర్థిక సంక్షోభాలకు దారితీస్తుంది. రోజువారి కాయకష్టం చేసుకొని రోజంతా సంపాదించిన కూలీ డబ్బుని మద్యం మత్తు కోసం బెల్ట్ షాపుల్లో తగలెయ్యడం కుటుంబాల్లో తీవ్ర మనోవేదనను మిగులుస్తుంది. గత ప్రభుత్వ హయాంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం సేవించి తీవ్ర అనారోగ్యాలతో లక్షల కుటుంబాల్లో ఆరని చిచ్చు ఏర్పడింది. ప్రభుత్వం మారితే అక్రమ, అనధికార మద్యం విక్రయాలు కట్టడి ద్వారా అయినా తమ కుటుంబాలు బాగుపడతాయని అనుకున్నామని కానీ యధారాజ తథా ప్రజా అన్నట్లుగా బెల్ట్ షాపుల మద్యం విక్రయాలు తమ కుటుంబాలను రోడ్డుపైకి తీసుకొస్తున్నాయని మండలంలోని పలు గ్రామాల మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న కూతవేటు దూరంలో ఉన్న ఎక్సైజ్ శాఖ అధికారులు గాని సిబ్బంది గాని చర్యలు తీసుకోకపోవడం పట్ల విద్యావంతులు, మహిళలు విమర్శిస్తూ ఉన్నతాధికారులైన తక్షణమే చర్యలు తీసుకుని బెల్ట్ షాపులు పూర్తిస్థాయిలో నిర్మూలించాలని ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పట్టుబడ్డ నిందితుడు సంజీవరెడ్డి

### షాపులో బంగారం దొంగిలించబోయిన వ్యక్తి అరెస్టు

చెరుకుపల్లి ,మార్చి 11, ప్రభాతవార్త : బంగారం కొనుగోలు చేస్తానని చెప్పి మోసం చేసి పారిపోతున్న వ్యక్తిని అరెస్టు చేసిన సంఘటన మండల కేంద్రమై చెరుకుపల్లిలో బుధవారం చోటుచేసుకుంది. బాపట్ల కు చెందిన కుంచెల సంజీవరెడ్డి గ్రామంలోని దేవి లక్ష్మీ మ్మ జ్యువెలర్స్ షాపుకు వచ్చి బంగారపు పోగులు కొనుగోలు చేస్తానని షాపు యజమాని బిత్రా రవికుమార్ కు తెలిపాడు. దీంతో రవికుమార్ బంగారపు పోగులు చూపించగా నిందితుడు సంజీవరెడ్డి బేరమాడుతున్నట్లు నటిస్తూ లక్ష 30 వేల రూపాయలకు పైగా ఖరీదు చేసే బంగారపు పోగులు తీసుకొని పరార్ అయ్యేందుకు ప్రయత్నించాడు. అప్రమత్తమైన షాపు యజమాని రవికుమార్ చెరుకుపల్లి పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించారు. సమాచారం చేసుకునే ఎస్ఐ టి అనిల్ కుమార్ సిబ్బందితో షాపు వద్దకు వచ్చి నిందితుడు కుంచెల సంజీవరెడ్డిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ టి అనిల్ కుమార్ తెలిపారు.





### గుంటూరు కార్పొరేషన్

## స్పెషల్ ఆఫీసర్గా జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా

- ఈనెల 16 తో ముగియనున్న కార్పొరేటర్ల పదవీకాలం
- 11 మున్సిపల్ కార్పొరేషన్ లు.. 75 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తూ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉత్తర్వులు జారీ



గుంటూరు కార్పొరేషన్, మార్చి 11( ప్రభాతవార్త ) : గుంటూరు నగరానికి సంబంధించి కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ గా గుంటూరు జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా ని నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. గుంటూరు నగరపాలక సంస్థ పాలకవర్గం స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు ( కార్పొరేటర్లు), నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర పదవీకాలం ఈనెల 17వ తేదీ లోపు ముగియనున్న నేపథ్యంలో 16వ తారీకు న 86 అర్బన్ లోకల్ బాడీలు,11 మున్సిపల్ కార్పొరేషన్ లు, 75 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు స్పెషలాఫీసర్లను నియమిస్తున్నట్టు ఈ ఉత్తరంలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ జి ఓ ఆర్ టి నెంబర్ 284, తేదీ 10. మార్చి 2026 న రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్ సురేష్ కుమార్ జీవో జారీ చేశారు. సెక్షన్ 1 అఫ్ సెక్షన్ 62 ఎ ఆంధ్ర ప్రదేశ్ మున్సిపాలిటీస్ యాక్ట్ 1965 అండ్ అండర్ సెక్షన్ 17 (1), ఏపీ మున్సిపల్ కార్పొరేషన్ యాక్ట్, 1994 ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్లను నియమించి అర్బన్ లోకల్ బాడీస్, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారాలను కేటాయిస్తూ జీవో జారీ చేసింది. ఈనెల 16వ తారీకు స్థానిక ప్రజా ప్రతినిధులు తమ పదవీకాలం ముగించేలా నిర్ణయం తీసుకోవాలని పేర్కొంది. తిరిగి అర్బన్ లోకల్ బాడీస్, మున్సిపల్ కార్పొరేషన్లో, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించే వరకు అంటే సుమారు 6నెలల పాటు ప్రభుత్వం నియమించిన ఆయా స్పెషల్ ఆఫీసర్ల ఆధీనంలో పరిపాలన కొనసాగుతుందని జీవోలో స్పష్టంగా పేర్కొన్నారు. ఇప్పటికే కార్పొరేటర్లకు నోటీసులు అందించడం జరిగింది.చివరిసారిగా కౌన్సిల్ సమావేశంనిర్వహించి పాలకవర్గం రద్దుచేయాలని నిర్ణయానికివచ్చారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



గుంటూరు, ర్చి 10,ప్రభాతవార్త : అంగన్వాడి వ్యవస్థ బలోపేతానికి కోటపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. బుధవారం గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని కొబ్బరికాయల సాంబయ్య కాలనీ లో నూతన అంగన్వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే నసీర్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు.. చిన్నారులకు ప్రాథమిక విద్యతోపాటు బాలింతలు, గర్భిణుల ఆరోగ్య సంరక్షణ ప్రధానంగా పని చేస్తున్నామన్నారు. నిరుపేదలు ఎక్కువగా ఉన్న కాలనీల్లో నూతన అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పేద ప్రజల విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. చరిత్రలోనే తొలిసారిగా రెండు సార్లు అంగన్వాడీ వేతనాలు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించామని వెల్లడించారు. అంగన్వాడీలకు ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు అందేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5బి స్మార్ట్ఫోన్లు అందించామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల హాజరు 70 శాతం నుంచి 96 శాతానికి పెరిగిందని, ఏళ్ల తరబడి అంగన్వాడీలు ఎదురుచూసిన గ్రాట్యుటీ కలను కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని పేర్కొన్నారు. దీని కోసం 2025 బడ్జెట్లోనే రూ.20 కోట్లు కేటాయించామని, అంగన్వాడీ సెంటర్ కు టీవీ, మంచి నీరు, టాయిలెట్ సౌకర్యం కల్పించామని అన్నారు, టీచర్లు, ఆయాలకు వేసవిలో 15 రోజుల సెలవులు, నాణ్యమైన వంట సామగ్రి అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.. రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా అప్గ్రేడ్ చేస్తున్నామని, మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్గా పదోన్నతి కల్పిస్తున్నామని పేర్కొన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అంగన్వాడీలు రోడ్లెక్కి ధర్నాలు చేస్తుంటే ప్రస్తుత కూటమి పాలనలో అంగన్వాడీల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్నామని వెల్లడించారు.

## 15న ఏఎన్యు దూరవిద్య ఎంబిఏ, ఎంసిఏ అర్హత పరీక్ష

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి11, ప్రభాతవార్త: ఏఎన్యు దూరవిద్యా కేంద్రం నిర్వహించే ఎంబిఏ, ఎంసిఏ కోర్సుల అర్హత పరీక్ష ఈనెల 15న నిర్వహిస్తున్నట్లు దూరవిద్య పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏఎన్యు క్యాంపస్, కాకినాడ ఆదిత్య కళాశాల, వైజాగ్లోని ఎంఎస్ఆర్ఎస్ సిద్దార్థ డిగ్రీ కళాశాల, ఒంగోలు గీతం డిగ్రీ కళాశాల, తిరుపతి గేట్ డిగ్రీ కళాశాల, కర్నూల్ విజయదుర్గ డిగ్రీ కళాశాల, అనంతపూర్ ఇంటెల్ ఇంజనీరింగ్ కళాశాల, కైకలూరు విజ్ఞాన్ డిగ్రీ కళాశాల, మాచర్ల చక్రధర్ డిగ్రీ కళాశాల, మైదుకూరు ఎస్బిఎస్వైఎం డిగ్రీ కళాశాల, విజయవాడ ప్రభాస్ డిగ్రీ కళాశాల, శ్రీకాకుళం శాంతి నికేతన్ డిగ్రీ కళాశాలలలో పరీక్షలు నిర్వహి స్తున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నా చేసుకోకున్నా నేరుగా పరీక్ష జరిగే రోజు నిర్ణీత ఫీజు చెల్లించి పరీక్షలు రాయవచ్చునన్నారు. అలాగే ఐసెట్ 2025లో అర్హత సాధించిన అభ్యర్థు లు నేరుగా ప్రవేశాలు పొందవచ్చునని రామచంద్రన్ వివరించారు.

**శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానం**
మంచికలపూడి, దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా.
**ఈ ప్రొక్యూర్మెంట్ టెండర్ నోటీసు**
ధ్వజస్తంభ పున: నిర్మాణం-అంచనా విలువ రూ.10,00,000/- పై తెలిపిన నిర్మాణ పనికి ఈ- ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండరు ఆహ్వానించడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in చూడగలరు.
కార్యనిర్వహణాధికారి, శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానం
మంచికలపూడి, దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా.

# కొత్తపల్లి బ్రహ్మంగారి మహోత్సవాలు

**మాచర్ల, మార్చి 11, ప్రభాతవార్త**



మాచర్ల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో వేంచేసిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మహోత్సవాలు ఈ నెల 13న అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ధర్మకర్త అల్లం కోటిరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచారి తెలిపారు. బుధవారం ఆలయంలో కమిటీ సభ్యులు విలేకరులతో మాట్లాడారు. శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు,ఊరేగింపు, అన్నదానం, మహిళల కోలాటం నిర్వహించను న్నామన్నారు. కల్యాణ మహోత్సవ వేడుకల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# సత్యసాయి విద్యార్థి ప్రతిభ



**మాచర్ల, మార్చి 11 ప్రభాతవార్త**

స్థానిక శ్రీసత్యసాయి విద్యా విహార్‌లో 7వ తరగతి చదువుతున్న లోకశ్రీ సాయినాథరెడ్డి చెస్‌పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచాడు. నంద్యాలలో జరిగిన రేటెడ్ ప్లేయర్ల మీద ఒక విజయం, మూడు డ్రాలు చేసి ఫైడ్ రేటెడ్ ప్లేయర్ లిస్టులో 1476వ స్థానంలో నిలిచాడు.ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు జక్కా శ్రీనివాసరావు, అక్కినేని అనిల్, వై.రమాదేవి, విద్యార్థిని అభినందించారు. చెస్ పోటీల్లో సాయినాథరెడ్డి అత్యుత్తమ ప్రతిభతో అంతర్జాతీయంగా ర్యాంకు సాధించడం అభినందనీయమన్నారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో రాణించి రాష్ట్రానికి, పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు.

# పల్నాడు ప్రగతి చంద్రబాబు ధ్యేయం : ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల, మార్చి 11 ,ప్రభాతవార్త**



పల్నాడు ప్రగతి చంద్రబాబు ధ్యేయమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. మంగళవారం పొద్దుపోయే వరకు ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన పల్నాడు జిల్లా రివ్యూ మీటింగ్‌కు సంబంధించిన వివరాలను బుధవారం మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో అభివృద్ధి జరగాలని సీఎం సూచించారన్నారు. ప్రజా సంక్షేమం, ప్రాంతాల అభివృద్ధిని సమతాటిపై నడిపించాలని కోరారన్నారు. సాగు, తాగు, మౌలిక వసతులు, అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, ప్రణాళికలు సిద్ధం చేసి పంపితే వెంటనే నిధులు మంజూరు చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. గడచిన 20 నెలల పాలనపై పూర్తిస్థాయిలో సీఎం సంతృప్తి వ్యక్తం చేసినట్లుగా ఎమ్మెల్యే చెప్పారు. సీఎంతో జరిగిన సమావేశంలో ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, పలువురు ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల, ఎస్పీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్తకు ఆర్థికసాయం

**మాచర్ల, మార్చి 11 ప్రభాతవార్త**



స్థానిక సుద్దగుంతల 7వ వార్డుకు చెందిన టీడీపీ కార్యకర్త, నందమూరి బాలకృష్ణ వీరాభిమాని కత్తుల వెంకట నారాయణ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకుని రూ.15000 విలువ చేసే నిత్యావసర సరకులు అందజేశారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు సాయమందించినట్లు రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్, మాచర్ల పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాకుమాను సైదా (సత్తెనపల్లి), వైవీ వెంకటరామయ్య, బండ్ల బ్రహ్మం, వి.నరసింహారావు తదితరులు ఉన్నారు.

# ప్రకృతి వ్యవసాయ నమూనాలపై నెదర్లాండ్స్ నిపుణుల బృందం ప్రశంసలు

## - యడ్లపాడు మండలంలో క్షేత్రస్థాయి పంటల పరిశీలన

## - రైతులతో పరస్పర చర్చలు



**యడ్లపాడు, మార్చి 11, ప్రభాతవార్త**

జిల్లాలో అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ నమూనాలు అంతర్జాతీయ స్థాయిలో ఆదర్శంగా నిలుస్తున్నాయని నెదర్లాండ్స్‌కు చెందిన నిపుణుల బృందం అభిప్రాయపడింది. ప్రకృతి వ్యవసాయ విధానాలపై అవగాహన పొందేందుకు నెదర్లాండ్స్‌లోని వాగెనింగెన్ యూనివర్సిటీ అండ్ రీసెర్చ్‌కు చెందిన నిపుణుల బృందం పల్నాడు జిల్లాలో పర్యటించింది. ఈ పర్యటన జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ కె అమలకుమారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. మండలంలోని ఉన్నవ గ్రామంలో పుణ్యాత్ముల కోటేశ్వరమ్మ నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ బయో రిసోర్స్ సెంటర్‌ను బృందం సందర్శించింది. ఈ సందర్భంగా అక్కడ తయారు చేస్తున్న వివిధ కషాయాలు, జీవామృతాలు, రైతులకు అందిస్తున్న సేవల గురించి కోటేశ్వరమ్మను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె అమలకుమారి జిల్లాలో అమలవుతున్న బయో రిసోర్స్ సెంటర్ కార్యకలాపాలను బృందానికి వివరించారు. తదుపరి మండలంలోని కొత్తపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ తొమ్మిది సార్వత్రిక సూత్రాల చక్రం గురించి బృందానికి వివరించారు. అనంతరం ఏటిఎమ్ మానం శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉన్న తి గ్రేడ్ మోడల్ ఫీల్డ్‌ను బృందం సందర్శించింది. ఈ మోడల్‌లో మునగ, బీర, సొర, పొట్ల, దొండ వంటి పంటల సమ్మేళనం ద్వారా ఏర్పాటు చేసిన వ్యవస్థను పరిశీలించారు.ఈ మోడల్‌ను పరిశీలించిన నిపుణులు ఇది ఆగ్రో ఫారెస్ట్రీ అమలుకు మంచి ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. నేలపై మరియు భూమిలోపల జీవ వైవిధ్యం పెరగడమే కాకుండా, పంటల్లో కీటక సమస్యలు తగ్గుతాయని తెలిపారు. విభిన్న పంటల సాగుతో పాలినేషన్ మెరుగుపడి దిగుబడి కూడా పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.ఫీల్డ్ సందర్శన అనంతరం జిల్లాలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలపై ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది, మహిళా సంఘాలు, ఐజిజిఐఆర్ఎల్ మెంటర్లు మరియు ఫీల్డ్ సపోర్ట్ సిబ్బందితో బృందం పరస్పరం చర్చించింది. కార్యక్రమాల అమలు విధానం, నిర్వహిస్తున్న రికార్డులు, రిజిస్టర్లను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా టీమ్ లీడర్ లారెన్స్ జోన్స్ వాల్టర్స్ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా ఆచరిస్తుండడం అభినందనీయమన్నారు. ఇలాంటి నమూనాలు ప్రపంచానికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. ఈ పర్యటన ద్వారా భవిష్యత్‌లో పరిశోధన సహకారం మరియు ప్రకృతి వ్యవసాయం అభివృద్ధికి మరింత అవకాశాలు ఏర్పడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాగెనింగెన్ యూనివర్సిటీ అండ్ రీసెర్చ్‌కు చెందిన లారెన్స్ జోన్స్ వాల్టర్స్, గెర్ట్ వాన్ ద్యూన్కెర్కెన్, సైమన్ జెన్నె ఓస్టింగ్, సౌమ్య కాంతి కర్వారు, కళ్యాణ్ గుంటుబోయిన తదితరులు పాల్గొన్నారు. అలాగే అర్ఐఎస్ఎస్ నుండి ధర్మేందర్, ఓంకార్ కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కే. అమలకుమారి, అదనపు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ప్రేమ్‌రాజ్, డిపిపి, ఎన్ఎఫ్ఎ, ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది మరియు ఐజిజిఎఆర్ఎల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పది పరీక్షలకు రక్షణ చర్యలు చేపట్టాలని తహశీల్దార్‌కు వినతి

**యడ్లపాడు, మార్చి 11, ప్రభాతవార్త**



పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు 2026వ సంవత్సరం మార్చి 16 నుండి జరుగ నున్న నేపథ్యంలో సంబంధిత పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలు చేసి రక్షణ చర్యలు చేపట్టాలని తహశీల్దార్ విజయశ్రీని చీఫ్ సూపరిండెంట్లు మరియు డిపార్ట్‌మెంట్ అధికారులు బుధవారం కలిసి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు వివరిస్తూ మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సెయింట్ అన్స్ హైస్కూల్, నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు సెంటర్లు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న చీఫ్ సూపరిండెంట్లు యరియు డిపార్టు మెంట్ అధికారులు ఎస్‌వి రవిప్రసాద్, కె రెడ్డయ్య, జి శ్రీనివాసరావు, అర్ శ్రీనివాసరావు, పి వీరబ్రంహ్మం, టి జయశంకర్‌లు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**వినుకొండ,మార్చి11,ప్రభాతవార్త**



పట్టణంలోని రాధా డిగ్రీ కాలేజి నందు విద్యార్థులకు స్వచ్ఛ సర్వేక్షన్ 2025,26 అవగాహన కార్యక్రమం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శివరామ్‌ప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ స్వచ్ఛభారత్ మిషన్ ప్రధాన అంశాలైన చెత్త నిర్వహణ తడి చెత్త,పొడి చెత్త,హానికర చెత్తను వేరు చేయడం,వివిధ చెత్త నిర్వహణ కేంద్రాలకు తరలించడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలియజేశారు.బహిరంగ మలమూత్ర విసర్జన నివారణ కొరకు కమ్యూనిటీ టాయిలెట్స్,పబ్లిక్ టాయిలెట్స్ ఉపయోగించాలని తెలిపారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ బదులు క్లాత్ జూట్ బ్యాగ్స్ వాడాలని విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. వంటింటి నుంచి వచ్చే తడి చెత్తను హోం కంపోస్ట్ తయారు చేయాలని టెర్రస్ గార్డెన్ వంటి పద్ధతులను ప్రోత్సహించాలని చెప్పారు. శానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్,శానిటరీ సెక్రటరీలు,శానిటరీ మేస్త్రీలు,తదితరులు పాల్గొన్నారు.

# పారా లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో ఉచిత సివిల్స్ శిక్షణా కార్యక్రమం

**నూజెండ్ల,మార్చి11,ప్రభాతవార్త**



డాక్టర్ పారా లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్,సిబిఆర్ అకాడమీ ఆధ్వర్యంలో ఉచిత సివిల్స్ శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సంస్థ నిర్వాహకులు తెలిపారు.ఈ మేరకు మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రమేష్, ఎంపిడివో కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపిడివో సత్యనారాయణ చేతుల మీదుగా కరపత్రాలు ఆవిష్కరించారు. 100 అబ్బాయిలు,100 అమ్మాయిలకు మూడు సంవత్సరాల పాటు ఉచిత వసతి,భోజనంతో పాటు సివిల్స్ ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 7842054669 నంబర్‌కు కాల్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. సంస్థ ప్రతినిధులు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా అభివృద్ధికి వేగంగా అడుగులు - చీఫ్‌విప్ జీ.వీ

**వినుకొండ,మార్చి11,ప్రభాతవార్త**



పల్నాడు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల శాసనసభ్యులు,జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో పాటు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎస్పీ బి.కృష్ణారావులతోరాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమీక్ష నిర్వహించారు. పల్నాడు జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షణ,జిల్లా సమగ్ర అభివృద్ధి, నియోజకవర్గాల వారీగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై సీఎం సమీక్షించారు. ప్రధానంగా పల్నాడు జిల్లాను రాష్ట్రంలో ముందు వరుసలో ఉంచేందుకు ప్రజాప్రతినిధులు అధికారులు సంయుక్తంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సీఎం సూచించారు. అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు.ఎమ్మెల్యేల పనితీరును మరింత మెరుగుపరుచుకుని ప్రజల మన్ననలు పొందాలని చెప్పారు. ఈ సందర్భంగా వినుకొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సీఎం చంద్రబాబుకు జీవి ఆంజనేయులు వివరించారు. సీఎం సమీక్ష అనంతరం జీవి ఆంజనేయులు మాట్లాడుతూ పల్నాడు జిల్లా అభివృద్ధికి వేగంగా అడుగులు పడుతున్నాయని,జిల్లా అభివృద్ధికి సీఎం సహకారాలు అండ దండలు అందిస్తున్నారని జీవీ ఆంజనేయులు తెలిపారు.

# కావూరి సాంబశివరావు మృతికి - చీఫ్‌విప్ జీ.వీ సంతాపం

**వినుకొండ,మార్చి11,ప్రభాతవార్త**



మాజీ కేంద్రమంత్రి,మాజీ ఎంపీ కావూరి సాంబశివరావు మృతిపట్ల ప్రభుత్వ చీఫ్‌విప్ జీవి ఆంజనేయులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. తెలుగు రాష్ట్రాల్లో కీలక రాజకీయ నాయకుడిగా కావూరి పేరు ప్రఖ్యాతులు పొందారని,రాజకీయ ప్రస్థానం ఆసాంతం ప్రజాసేవే లక్ష్యంగా సాగిందని కొనియాడారు.

## ప్రశాంత వాతావరణంలో జీవించాలి - ఇన్‌చార్జి డీఎస్పీ వెంకటరమణ

**గురజాల, మార్చి 11 ప్రభాతవార్త**



ప్రతి ఒక్కరూ ఘర్షణలకు దూరంగా ఉండి ప్రశాంత వాతావరణంలో జీవించాలని గురజాల ఇన్‌చార్జి డీఎస్పీ వెంకటరమణ అన్నారు. బుధవారం మండలంలోని తేలుకుట్లలో నిర్వహించిన కార్డెన్‌సెర్చ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు జాగ్రత్తలో భాగంగా కార్డెన్ సెర్చ్ నిర్వహించామన్నారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు, ప్రజలకు భరోసా కల్పించేందుకు కార్డెన్‌సెర్చ్ జరిపామన్నారు. ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా గృహాలకు తాళాలు వేసి ఊరికి వెళ్తే పోలీస్‌స్టేషన్లో సమాచారమిస్తే రక్షణ కల్పిస్తామన్నారు. కార్డెన్ సెర్చ్‌లో భాగంగా సరైన ధృవీకరణ పత్రాలు లేని 40 ద్విచక్ర వాహనాలతోపాటు గొడ్డళ్లు, గడ్డపారలు, ఇనుప పైపులు, కొడవళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు భాస్కరరావు, భాస్కర్, ఇరువురు సీఐలు, 8 మంది ఎస్ఐలు, 50 మంది సిబ్బంది పాల్గొన్నారు.

# గురజాల నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు

## - ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల, గురజాల, మార్చి 11 ప్రభాతవార్త**



గురజాల నియోజకవర్గ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు నిధులు మంజూరు చేశారని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసంలో జరిగిన సమావేశంలో నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలను సీఎం చంద్రబాబు వద్ద ప్రస్తావించినట్లు చెప్పారు. దాచేపల్లి పట్టణంలో జ్యోతిరావుపూలే బీసీ హాస్టల్, స్కూల్ బిల్డింగ్ కొరకు రూ. 50 కోట్లు సీఎం చంద్రబాబు మంజూరు చేశారన్నారు. పిడుగురాళ్ల పట్టణంలో డిగ్రీ కళాశాలను మంజూరు చేశారన్నారు. గురజాల మండలంలో పురాతనమైన, ప్రాముఖ్యత కలిగిన దైద అమరలింగేశ్వరస్వామి ఆలయానికి గత కృష్ణ పుష్కరాల సమయంలో విచ్చేసిన ఫోటోలను సీఎం చంద్రబాబుకు చూపగా రానున్న 2028 కృష్ణ పుష్కరాలకు తిరిగి ఆలయానికి విచ్చేస్తానని సీఎం చంద్రబాబు చెప్పారన్నారు. దైద అమరలింగేశ్వరస్వామి ఆలయంతోపాటు మాచవరం మండలంలోని మోర్జంపాడు వద్ద గల బుగ్గమల్లేశ్వరస్వామి ఆలయం, గుత్తికొండ బిలంను బొర్రా గుహలు తరహాలో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి టెంపుల్ టూరిజం కిందకు తీసుకొస్తానని చెప్పినట్లు తెలిపారు. రైతులకు ఉపయోగపడేలా మిర్చి పంటకు ఉపయోగపడే ఇండస్ట్రీని దాచేపల్లిలో ఏర్పాటుకు సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారన్నారు. రాబోయే కొత్త ఇండస్ట్రీల ఏర్పాటులో భాగంగా గురజాల నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా గురజాలలో ఇండస్ట్రీ ఏర్పాటు అయ్యేలా చూస్తానని చెప్పారన్నారు. గురజాల నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేస్తానని సీఎం చంద్రబాబు హామీనిచ్చారని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చెప్పారు.

## మాజీ కేంద్రమంత్రి సాంబశివరావుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల, మార్చి 11 ప్రభాతవార్త**



ఐదుసార్లు పార్లమెంట్ సభ్యునిగా, కేంద్ర మంత్రిగా విశిష్ట సేవలందించిన కావూరి సాంబశివరావు మృతిచెందారు. గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు బుధవారం హైదరాబాద్‌కు చేరుకొని సాంబశివరావు పార్థివదేహం వద్ద నివాళులర్పించారు. ఎంతో మంది రాజకీయ నేతలను ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులుగా సాంబశివరావు తీర్చిదిద్దారని ఎమ్మెల్యే యరపతినేని కొనియాడారు.

# రంజాన్‌బికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కాసు

**గురజాల, మార్చి 11, ప్రభాతవార్త**



పట్టణంలో మంగళవారం రాత్రి అనారోగ్య కారణాలతో హెచ్ఎంటివి సైదా,ఎన్‌టివి బాషా మాతృమూర్తి రంజాన్‌బి మృతిచెందారు. విషయం తెలుసుకున్న గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి బుధవారం గురజాలకు చేరుకొని రంజాన్‌బి భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మురళీధరరెడ్డి, మాచర్ల నియోజకవర్గ పరిశీలకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు, అమరారెడ్డి, కర్రా చిన్న కోటేశ్వరరావు, పోలా సతీష్ తదితరులు ఉన్నారు.

# పట్టణ పోలీస్‌స్టేషన్ ముందు ఉద్రిక్తత

## - న్యాయం కావాలంటూ దంపతులు ఆత్మహత్యాయత్నం

**మాచర్ల, మార్చి 11 ప్రభాతవార్త**



పట్టణానికి చెందిన కామనబోయిన చంద్రశ్రీను, అతని భార్య గంగలు బుధవారం రాత్రి మాచర్ల పట్టణ పోలీస్‌స్టేషన్ వద్ద ఒంటిపై పెట్రోలు పోసుకొని ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డారు. వారం రోజుల క్రితం తమ కుమార్తె ఓ యువకుడితో వెళ్లిపోయిందని, పోలీసులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బాపూజీ వృద్ధాశ్రమంలో అన్నదానం

**చిలకలూరిపేట, మార్చి 11, ప్రభాతవార్త**



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాపూజీ వృద్ధాశ్రమంలో అన్నదానం జరిపారు. దేవేంద్ర రాజేష్ కుమార్తె నాగ వెంకట కృష్ణ శ్రీ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. గవర్నర్ విన్సెంట్ పాల్, ప్రెసిడెంట్ పెరుమాళ్ళ సురేష్, పోలిశెట్టి నాగేశ్వరరావు, కొత్త మాసు జగన్, శ్రీరామ్ సీతారామాంజనేయులు మరియు కృష్ణ శ్రీ స్నేహితులు పాల్గొన్నారు .

# ఐదేళ్ల జగన్ విధ్వంసం నుంచి ప్రజల్ని, రాష్ట్రాన్ని వికాసం దిశగా నడిపిస్తున్న సిఎం చంద్రబాబు - ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మార్చి 11, ప్రభాతవార్త**



జగన్ ఐదేళ్ల విధ్వంసం నుంచి ప్రజలను, రాష్ట్రాన్ని గట్టెక్కించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, జాతీయస్థాయిలో ఏపీ ప్రతిష్ఠ పెంచడంతో పాటు, రాష్ట్రప్రజలకు ధైర్యం, నమ్మకం కల్పించారని,కూటమిప్రభుత్వంలో ప్రజలు ప్రశాంతంగా,సంతోషంగా గుండెలపై చేయి వేసుకొని నిశ్చింతగా ఉన్నారని మాజీమంత్రి,శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.బుధవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో 44 మంది లబ్ధిదారులకు రూ. రూ.30.39 లక్షల విలువైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన అనంతరం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ వైద్యసేవలు కాకుండా ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా రూ.14.50 కోట్ల ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం అర్హులకు అందచేసినట్టు ప్రత్తిపాటి చెప్పారు. జగన్ విధ్వంసం నుంచి ప్రజల్ని రాష్ట్రాన్ని చంద్రబాబు గట్టెక్కించారు పనిచేసే ప్రభుత్వం ఉంటే ప్రజలకు ఎలాంటి కష్టాలు రావనేందుకు ఇదే నిదర్శనమన్న ప్రత్తిపాటి, గత ఐదేళ్లలో ప్రజలు బిక్కుబిక్కుమంటూ భయంగా జీవించారని, జగన్ విధ్వంసం నుంచి ప్రజల్ని, రాష్ట్రాన్ని గట్టెక్కించిన చంద్రబాబు, వారికి ధైర్యాన్నిచ్చి, తానున్నాను అనే నమ్మకం, భరోసా కల్పించారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. 20 నెలల్లోనే రాష్ట్రాన్ని వికాసం దిశగా, తిరుగులేని ప్రగతి వైపుగా నడిపిస్తున్నారన్నారు. అభివృద్ధి సంక్షేమంతో పాటు, పెట్టుబడుల ఆకర్షణలో ఏపీకి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ లకే దక్కుతుందన్నారు. కూటమిప్రభుత్వంలో తాము నిర్భయంగా ఉన్నామని, రాష్ట్రంలో శాంతి భద్రతలు బాగున్నాయని ప్రజలే చెబుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. కొండవీడు అభివృద్ధి, మైనారిటీ బాలికల పాఠశాల నిర్మాణం, ఎత్తిపోతల పథకాలపై సీఎంతో మాట్లాడాను మంగళవారం ముఖ్యమంత్రితో జరిగిన పల్నాడు జిల్లా అభివృద్ధి సమావేశంలో పలు నియోజకవర్గ అభివృద్ధి అంశాలు సీఎం దృష్టికి తీసుకెళ్లినట్టు ప్రత్తిపాటి చెప్పారు. కొండవీడు అభివృద్ధి, మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం, ఎత్తిపోతల పథకాల నిర్వహణ, ప్రధాన లింకురోడ్ల నిర్మాణం సహా, పలు సమస్యలను ముఖ్యమంత్రికి విన్నవించగా, వచ్చే ఏడాది..రెండేళ్లలో అన్నీ ప్రాధాన్యతాక్రమంలో పూర్తిచేద్దామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చినట్టు ప్రత్తిపాటి తెలియచేశారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బత్తినేని శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు గంజి శ్రీనివాసరావు, బేరింగ్ మోలాలి, అజారుద్దీన్, తుపాకుల అప్పారావు, మస్తాన్ వలి, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 'చిలకలూరిపేట అభివృద్ధిలో జాన్ డేవిడ్ దంపతుల సేవలు ప్రశంసనీయం'

**చిలకలూరిపేట, మార్చి 11, ప్రభాతవార్త**

చిలకలూరిపేట అబివృద్ధిలో జాన్ డేవిడ్ దంపతుల కృషి ఎంతో ఉందని, ఏ.ఎం.జీ సంస్థ వ్యవస్థాపకులుగానే కాక.. ప్రజల కష్టసుఖాల్లో వారికి తోడుగా నిలిచిన గొప్ప వ్యక్తులుగా వారు నిలుస్తారని ప్రత్తిపాటి కొనియాడారు. విద్య, వైద్యసేవలతో పాటు, పట్టణాభివృద్ధికి వారు చేసిన కృషి, అందించిన సేవలు చరిత్రలో శాశ్వతంగా నిలిచి ఉంటాయన్నారు. ఈ సందర్భంగా వారి సేవల్ని స్మరించుకుంటూ పట్టణంలోని ఎన్.ఆర్.టీ నుంచి కూడలి నుంచి రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారికి వారిపేరు పెట్టి,ఆ పేర్లతో ఆర్చీ నిర్మించాలని నిర్ణయించినట్టు ప్రత్తిపాటి తెలిపారు. చిలకలూరిపేట ప్రజల దాహార్తి తీర్చేందుకు జాన్ డేవిడ్ దంపతులు అందించిన సహకారం ప్రజలు ఎప్పటికీ మరువరన్నారు. జాన్ డేవిడ్ దంపతుల బాటలోనే వారి వారసులు జెస్సీబాబు, అరుణ్ కుమార్, డాలీపాపలు ప్రజలకు సేవాకార్యక్రమాలు అందించడంలో తమవంతు సేవలు కొనసాగిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు.ఇటీవలే డాలీపాప అకాలమరణం ఆ కుటుంబానికి తీవ్రవిషాదాన్ని మిగిల్చిందని, ఆ కుటుంబానికి దేవుడు అండగా నిలుస్తాడని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు.

## పేట 'అభివృద్ధి ప్రదాత'గా సిఎం చంద్రబాబుచే ప్రశంసలు అందుకున్న ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, మార్చి 11, ప్రభాతవార్త**

చిలకలూరిపేట రూపురేఖలు మారుస్తూ, ప్రజా సేవలో తనదైన ముద్ర వేస్తున్న ఎమ్మెల్యే "ప్రత్తిపాటి" పనితీరుపై ముఖ్యమంత్రి ప్రశంసలు అందించారు. "సీనియర్ నేతగా మీఅనుభవం నియోజక వర్గానికి కొండంత అండ అద్భుతంగా పని చేస్తున్నారు, కీప్ ఇట్ అప్" అంటూ ఉండవల్లి సమీక్షా సమావేశంలో "సీఎం చంద్రబాబు నాయుడు" "ప్రత్తిపాటి పుల్లారావు"ని అభినందించారు.ఎప్పుడూ ప్రజల మధ్యే ఉంటూ, వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ, సమస్య ఏదైనా వెనువెంటనే పరిష్కరించడంలో ప్రత్తిపాటి గారు చూపుతున్న చొరవ అభినందనీయం చిలకలూరిపేట నియోజకవర్గంలో పెండింగ్ పనులను పూర్తి చేయడమే కాకుండా, మౌలిక వసతుల కల్పన అభివృద్ధి, మరియు సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చేయడంలో ఆయన వేగం పెంచారు.ఇంటెలిజెన్స్ మరియు పార్టీ అంతర్గత సర్వేల్లో ప్రత్తిపాటి పనితీరుపై అత్యంత సానుకూల ఫలితాలు వచ్చాయి."మీ అనుభవం పార్టీకి, ప్రభుత్వానికి ఎంతో అవసరం ఇదే ఉత్సాహంతో చిలకలూరిపేటను అభివృద్ధిలో నంబర్ వన్‌గా నిలపాలి" అంటూ సీఎం చంద్రబాబు నాయుడు గారు కితాబు నివ్వడం విశేషం.

## 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ - మండలనేని చరణ్ తేజ

**చిలకలూరిపేట, మార్చి 11, ప్రభాతవార్త**



శ్రీ శారద జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న 161 మంది విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల సందర్భంగా అవసరమైన పరీక్షా సామగ్రిని అందజేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త మరియు జనసేన నాయకులు మండలనేని చరణ్ తేజ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్యాడ్, పెన్, స్కేలు వంటి పరీక్షా సామగ్రిని అందించారు. ఈ సామగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.రత్నజ్యోతి విద్యార్థినీవిద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మండలనేని చరణ్ తేజ విద్యార్థులు రాబోయే పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్‌పర్సన్ పిల్లి ధనలక్ష్మి, తోట వెంకట సురేష్, పోనుగుబాటి పరమేశ్వరి, నల్లమల్ల ఉదయలక్ష్మి, వట్టిప్రోలు శ్రావణిముత్తంశెట్టి ప్రసాద్, తోట మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులందరూ ప్రదాత మండలనేని చరణ్ తేజకు అడ్వాన్స్ హ్యాపీ బర్త్డే తెలిపారు అనంతరం పాఠశాల తరఫున ప్రధానోపాధ్యాయులు కే. రత్నజ్యోతి కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## కావూరి రాజకీయ జీవితం... ప్రజాసేవకు అంకితం - ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మార్చి 11, ప్రభాతవార్త**



మాజీ కేంద్రమంత్రి, మాజీ ఎంపీ కావూరి సాంబశివరావు మృతిపట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను. వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ, కావూరి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుణ్ణి వేడుకుంటున్నాను. తెలుగు రాష్ట్రాల్లో కీలక రాజకీయ నాయకుడిగా కావూరి పేరు ప్రఖ్యాతులు పొందారు. ఆయన రాజకీయ ప్రస్తానం ఆసాంతం ప్రజాసేవే లక్ష్యంగా సాగిందన్నారు.. చివరి శ్వాశ కూడా ప్రజాసేవకే అంకితమైంది. ఐదుసార్లు ఎంపీగా, గెలిచిన కావూరి,యూపీయే ప్రభుత్వంలో మన్మోహన్ సింగ్ కేబినెట్ లో కేంద్ర జౌళీశాఖ మంత్రిగా పనిచేశారు. ఆ సమయంలో కావూరి భారత జౌళి పరిశ్రమ అభివృద్ధి, కార్మికుల సంక్షేమానికి విశేష కృషి చేశారు. తన రాజకీయ జీవితంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమానికే ఆయన అధిక ప్రాధాన్యత ఇచ్చారు. పారదర్శకమైన ప్రజాసేవతో తెలుగు ప్రజల హృదయాల్లో సుస్థిరంగా నిలిచారు. ఏలూరు పార్లమెంట్ స్థానం నుంచి రెండుసార్లు, మచిలీపట్నం పార్లమెంట్ నుంచి మూడుసార్లు ఎంపీగా గెలిచిన కావూరి, తనను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు నిత్యం శ్రమించారు." అని ప్రత్తిపాటి ఒక ప్రకటనలో కొనియాడారు.

# సురేష్ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ ఆధ్వర్యంలో కిడ్నీ ఆరోగ్యంపై అవగాహన

**వినుకొండ,మార్చి11,ప్రభాతవార్త**



ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని సురేష్ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ ఆధ్వర్యంలో కిడ్నీ ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు డాక్టర్ అన్నా మణికంఠ సురేష్ తెలిపారు. శరీరంలో రక్తాన్ని శుద్ధి చేసి వ్యర్థ పదార్థాలను మూత్రం ద్వారా బయటకు పంపించే ముఖ్యమైన అవయవాలు కిడ్నీలు రక్తపోటు నియంత్రణ శరీరంలో ద్రవాల సమతుల్యతను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. కిడ్నీ వ్యాధులు చాలా సందర్భాల్లో ప్రారంభ దశలో ఎలాంటి లక్షణాలు లేకుండానే అభివృద్ధి చెందుతున్నాయని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**చిలకలూరిపేట, మార్చి 11, ప్రభాతవార్త**



మత సామరస్యానికి ప్రతీకసుమ(్రు: పసుమర్రు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు హజరత్ వలి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ విందులో స్థానిక ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ యార్డ్ చైర్మన్ కరిముల్లా, టీడీపీ నియోజకవర్గ నాయకులు సదాశివరావు, మరియు మండల అధ్యక్షుడు సత్యనారాయణ హాజరయ్యారు. అతిథులు స్వయంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును వడ్డించి, వారిలో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ: "రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి నిదర్శనం. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలనే ఉద్దేశంతోనే ఇటువంటి విందులు ఏర్పాటు చేస్తున్నాం," అని పేర్కొన్నారు. గ్రామంలో మత సామరస్యం వెల్లివిరియడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## పొగతాగడం ప్రాణాంతకం

### - 'నో స్మోకింగ్ డే' సందర్భంగా డాక్టర్ కొమ్మినేని వీరశంకర్ హెచ్చరిక

**చిలకలూరిపేట, మార్చి 11, ప్రభాతవార్త**




నేటి ఆధునిక జీవనశైలిలో ధూమపానం ఒక వ్యసనంగా మారి యువత ఆరోగ్యాన్ని చిన్నాభిన్నం చేస్తోందని కొమ్మినేని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రముఖ వైద్యులు డాక్టర్ కొమ్మినేని వీరశంకర్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. నో స్మోకింగ్ డే సందర్భంగా ఆయన పాల్గొని, సిగరెట్ వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి సవివరంగా వివరించారు.

**ఒక్క సిగరెట్.. అనేక అనర్థాలు :**

సిగరెట్ పొగలో ఉండే నికోటిన్, టార్ మరియు కార్బన్ మోనాక్సైడ్ వంటి వేలకొద్దీ విషపూరిత రసాయనాలు శరీరంలోని ప్రతి అవయవాన్ని దెబ్బతీస్తాయని డాక్టర్ పేర్కొన్నారు.

**శ్వాసకోశ వ్యాధులు :**

ఊపిరితిత్తుల క్యాన్సర్, సి.ఓ.పి.డి, మరియు ఆస్తమా వంటి తీవ్రమైన సమస్యలకు ధూమపానమే ప్రధాన కారణం అని తెలిపారు.

**గుండె జబ్బులు :**

పొగతాగడం వల్ల రక్తనాళాలు కుంచించుకుపోయి, రక్తపోటు పెరిగి గుండెపోటు వచ్చే ప్రమాదం 3 రెట్లు పెరుగుతుందన్నారు. ధూమపానం కేవలం తాగే వారికే కాదు, వారి పక్కన ఉండే వారికి కూడా అంతే ప్రమాదకరం. ముఖ్యంగా గర్భిణీలు, చిన్నపిల్లలపై దీని ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుందన్నారు.

**నివారణే మార్గం :**

ధూమపానాన్ని మానుకోవడం వల్ల కేవలం 24 గంటల్లోనే గుండె పనితీరు మెరుగుపడుతుందని, ఏళ్ల తరబడి తాగే వారు కూడా చికిత్స మరియు దృఢ సంకల్పంతో ఈ అలవాటు నుండి బయటపడవచ్చని ఆయన సూచించారు. ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ ధూమపానానికి దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

## సంజీవ్‌నగర్‌లో కలుషిత నీటి సరఫరా

# అప్రమత్తమైన మునిసిపల్ యంత్రాంగం

**చిలకలూరిపేట, మార్చి 11, ప్రభాతవార్త**

పట్టణంలోని సంజీవ్ నగర్ ప్రాంతంలో తాగునీరు కలుషితమవుతోందన్న సమాచారంతో మున్సిపల్ అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. బుధవారం చిలకలూరిపేట మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్ మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు స్వయంగా సదరు ప్రాంతంలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు.అధికారుల క్షేత్రస్థాయి పరిశీల నసంజీవ్ నగర్ వాసుల ఫిర్యాదు మేరకు పర్యటించిన అధికారులు, నీటి సరఫరాలో కలుషితం ఉన్న మాట వాస్తవమేనని ప్రాథమికంగా గుర్తించారు. పైపులైన్లలో ఏర్పడిన లీకేజీల కారణంగా మురుగునీరు తాగునీటిలో కలిసే అవకాశం ఉందని, ఇది ప్రజల ఆరోగ్యానికి హానికరమని అధికారులు స్పష్టం చేశారు.సిబ్బందికి కఠిన ఆదేశాలు ఈ సమస్యపై స్పందించిన మున్సిపల్ కమిషనర్, సంబంధిత వార్డు ఎమినిటీ సెక్రటరీలు, అసిస్టెంట్ ఇంజనీర్లు, ట్యాప్ ఇన్స్పెక్టర్లు మరియు వాటర్ లైన్ మెన్‌లకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

**ప్రజలకు విజ్ఞప్తి :**

కాచి చల్లార్చిన నీటినే తాగాలని, పైపులైన్ మరమ్మతులు పూర్తయ్యే వరకు సంజీవ్ నగర్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ యంత్రాంగం కోరింది.పైపుల ద్వారా నీటి సరఫరా పునరుద్ధరించే వరకు మున్సిపల్ ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసే నీటిని మాత్రమే వినియోగించుకోవాలి. ఆ నీటిని కూడా తప్పనిసరిగా కాచి, చల్లార్చిన తర్వాతే తాగాలి" అని కమిషనర్ ప్రజలకు సూచించారు.ఈ సమస్యను సాధ్యమైనంత త్వరగా పూర్తిస్థాయిలో పరిష్కరించి, ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందిస్తామని అధికారులు భరోసా ఇచ్చారు.

## పౌర సేవలు అందించటంలో పల్నాడుకు రెండవ స్థానం

**నరసరావుపేట, మార్చి 11 ప్రభాతవార్త**



ప్రజలకు పౌర సేవలు అందించడంపై రాష్ట్ర ప్రభుత్వంనిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రకారం పల్నాడు జిల్లాకు రెండవ స్థానం లభించింది. వివరాలను బుధవారం జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా వెల్లడించారు. పల్నాడు జిల్లాలో సంక్షేమ పథకాల అమలుతో పాటు ముఖ్యంగా అన్నా క్యాంటీన్ల నిర్వహణ, ఆర్టీసీ బస్సు ప్రయాణ వసతి, రైతులకు విత్తనాల పంపిణీ, వైద్య సేవలు, మహిళలపై నేరాల నివారణ తదితర 39 రకాల సేవలలో జిల్లా అధికార యంత్రాంగం అద్భుతమైన ప్రగతిని చూపెట్టిందన్నారు. ప్రజాసేవ పథకాలలో చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో జిల్లా రెండవ స్థానం సాధించటం గొప్పగా ఉందన్నారు. డిసెంబరు నెలతో పోలిస్తే 68.1 శాతం ఉన్న ప్రజల సంతృప్త స్థాయి 5.4 శాతం వృద్ధి సాధించి 73.50 శాతానికి పెరిగిందన్నారు. జిల్లా ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజల సహకారం, ప్రజాప్రతినిధుల ప్రోత్సాహం ఈ విజయానికి కారణం అని కలెక్టర్ కృత్తికా శుక్ల వివరించారు.

### విద్య, వైద్యం, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తాం - ఎమ్మెల్యే డా.చదలవాడ

**నరసరావుపేట, మార్చి 11 ప్రభాతవార్త**



విద్య, వైద్యం, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబు, అనంతరం ఆసుపత్రిలోని ఓపీ విభాగం, ఐపీ వార్డులు, ఆపరేషన్ థియేటర్లను ఎమ్మెల్యే గారు పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రిలో మందుల లభ్యత, పారిశుధ్యం మరియు తాగునీటి సౌకర్యాలను ఆయన తనిఖీ చేశారు. ఎక్కడా రోగులకు ఇబ్బంది కలగకూడదని స్పష్టం చేశారు. వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి, భోజన సదుపాయాలు, డాక్టర్ల పర్యవేక్షణపై ఆరా తీశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, పేద ప్రజలకు నమ్మకమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజారోగ్యమే తమ ప్రభుత్వ ప్రాధాన్యతని, ఏరియా వైద్యశాలకు వచ్చే ప్రతి పేదవాడికి కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందాలన్నారు. ఆసుపత్రిలో ఉన్న లోటుపాట్లను త్వరలోనే అధిగమించి, ఆధునిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా ఏరియా వైద్యశాలలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబరేటరీ దయాలసిస్ యూనిట్, ఫిజియోథెరపీ యూనిట్ మరియు డ్రింకింగ్ వాటర్ ప్లాంట్, క్రిటికల్ కేర్ యూనిట్ బ్లాక్ ను త్వరలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా శంకుస్థాపన మరి ఈ ప్రారంభోత్సవం నిర్వహిస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ

**సత్తెనపల్లి, మార్చి 11, ప్రభాతవార్త**



ఏపీ ఫుడ్ కమిషన్ మెంబర్ కాంతారావు బుధవారం సత్తెనపల్లి పట్టణాల్లోని రేషన్ షాపులను తనిఖీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పల్నాడు జిల్లా డిప్యూటీ తహశీల్దార్ సునీత తదితరులు పాల్గొన్నారు .

## పదవ తరగతి పరీక్షల నిర్వహణ కోసం సూచనలు

### - విద్యాశాఖ ఉన్నతాధికారులు

**నరసరావుపేట టౌన్, మార్చి 11 ప్రభాతవార్త**



పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని పల్నాడు జిల్లా నోడల్ అధికారి మరియు జాయింట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ పి. శైలజ కోరారు. నరసరావుపేట మండలం కేసానుపల్లిలోని ఎం.ఏ.ఎం కాలేజీలో మండల విద్యాశాఖ అధికారులు, చీఫ్ సూపరిండెంట్‌లు, అధికారులు మరియు రూట్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో అధికారిణి శైలజ పాల్గొని పలు సూచనలు చేశారు. జిల్లాలో పదో తరగతి పరీక్షలు నిర్వహించే సమయంలో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు ఆస్కారం లేకుండా నిర్వహించాలన్నారు. మండల విద్యాశాఖ అధికారులు తమ మండల పరిధిలోని పరీక్షా కేంద్రాలను ముందుగానే తనిఖీ చేసి, ప్రతి రూములో బెంచీలు, లైట్లు, ఫ్యాన్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలన్నారు. పరీక్షా కేంద్రంలో మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఏ ఒక్క విద్యార్థి నేల మీద కూర్చుని పరీక్ష రాయకూడదని, సిబ్బంది ఎవరు నిరక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, మెడికల్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి పివిజె రామారావు మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్ నుండి పాఠశాలలకు ప్రశ్నాపత్రాలు తరలించే క్రమంలో తప్పక పోలీసు ఎస్కార్ట్ తో వెళ్లాలని, మండల విద్యాశాఖ అధికారి అందుబాటులో ఉండాలని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే నోడల్ అధికారి, లేదా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పూర్ణచంద్రరావు మరియు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## దివీస్ ల్యాబొరేటరీస్‌లో ఉద్యోగాలు సాధించిన కృష్ణవేణి విద్యార్థులు

**రొంపిచర్ల,మార్చి 11 ప్రభాతవార్త**



స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలకు చెందిన 19 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం కళాశాలలో ప్రముఖ ఫార్మా సంస్థ దివీస్ ల్యాబొరేటరీస్ ఆధ్వర్యంలో మెగా క్యాంపస్ డ్రైవ్ నిర్వహించగా, మొత్తం 92 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. దివీస్ ల్యాబ్స్ సంస్థ ప్రతినిధులు హెచ్.ఆర్ మేనేజర్లు కె. రామకృష్ణ, కె. ప్రతాప్ పర్యవేక్షణలో అభ్యర్థులకు రాత పరీక్ష మరియు ముఖాముఖి ఇంటర్వ్యూ నిర్వహించి వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన 19 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ నాతాని తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఏడాదికి రూ. 2.6 లక్షల జీతంతో పాటు హైదరాబాద్, వైజాగ్ మరియు కాకినాడ ప్రాంతాలలో పోస్టింగ్ ఇవ్వనున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నాతాని మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకుని ఇటువంటి బహుళజాతి సంస్థల్లో ఉద్యోగాలు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన 19 మంది విద్యార్థులను కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ యోగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ ఎంఆర్కే. సతీష్ బాబు, టిపిఓ బాల కోటేశ్వరరావు, అధ్యాపక అధ్యాపకేతర బృందం అభినందించారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన బీసీ,ముస్లిం మైనార్టీ నాయకులు



**నరసరావుపేట, మార్చి 11 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేల పనితీరులో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు 30వ ర్యాంక్, జిల్లాలో రెండో ర్యాంకు సాధించిన సందర్భంగా బుధవారం టీడీపి నియోజకవర్గ కార్యాలయంలో టీడీపి నరసరావుపేట పట్టణ బీసీ,ముస్లిం మైనారిటీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఉండవల్లి లోని సీఎం చంద్రబాబు నివాసంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన పల్నాడు జిల్లా సమీక్ష సమావేశంలో నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, పార్టీ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సీఎం చంద్రబాబు ప్రోత్సహించినట్లు ఎమ్మెల్యే అరవింద్ బాబు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న ఎమ్మెల్యే అరవింద్ బాబుకు కులమటాలకు అతీతంగా అందరం సహకరిస్తామని ముస్లిం మైనార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్. రఫీ, ముస్లిం మైనార్టీ పట్టణ అధ్యక్షులు షేక్. ఖాసిం, ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొన్నారు. బీసీ నాయకుల ఆధ్వర్యంలో నరసరావుపేట శాసనసభ్యుల వారి కార్యాలయం నందు పలనాడు జిల్లా అభివృద్ధిలో నరసరావుపేట నియోజకవర్గం రెండో స్థానంలో వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే డా.చదలవాడ అరవిందబాబును బీసీ నాయకులు సత్కరించారు.తెలుగుదేశం పార్టీ పట్టణ బిసి అధ్యక్షుడు మడకా శివ ప్రసాద్ రావు, మండల అధ్యక్షుడు దాసరి నరసింహారావు, కదంనాగజ్యోతి, మొగిలిపువ్వ లక్ష్మి ,లింగాల వీరప్పయ్య ,బాలు ,విశ్వామిత్ర వెంకటేశ్వర్లు కూటమి నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బలవర్మనానికి ప్రయత్నించిన వృద్ధురాలిన్ని రక్షించిన పోలీసులు

**నరసరావుపేట క్రైమ్, మార్చి 11 ప్రభాతవార్త**



నరసరావుపేటలోని శ్రీనివాస్ నగర్‌కు చెందిన అన్నం రమణ, తన భర్త కొండయ్య ఆరోగ్యం క్షీణించి హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటున్నాడు.అయినప్పటికీ,భర్తఆరోగ్యం కుదుట పడకపోవడంతో కలత చెందిన భార్య రమణ రైలుకింద పడి చనిపోవాలనుకుంది. ఆలోచన వచ్చిన వెంటనే రైలు పట్టాల దగ్గరికి వెళ్ళింది.ఈ సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన నరసరావుపేట టూ టౌన్ సీఐ ప్రభాకర్ తన సిబ్బందిని పంపించారు.ఆమహిళను సురక్షితంగా ఇంటికి చేర్చేలా చేయడంతో ఆ మహిళ కుటుంబ సభ్యులు, పోలీసులు ఊపికలు పీల్చుకున్నారు. సమాచారం అందిన వెంటనే స్పందించి, మహిళను రక్షించి ఇంటికి చేర్చడం పట్ల టూ టౌన్ సీఐ ప్రభాకర్‌ను ఆ మహిళ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కోటప్పకొండ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే అరవింద బాబు

**నరసరావుపేట, మార్చి 11 ప్రభాతవార్త**



కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి దేవస్థానం వద్ద నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను, అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే డాక్టర్ చదరవాడ అరవింద బాబు బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవిందబాబు ఆలయ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే అరవింద బాబు ముందుగా త్రికోటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.టిడిపి కార్యాలయంలో గ్రీవెన్స్ స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే అరవింద బాబు నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్)లో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి తమ సమస్యలను తీర్చాలని కోరుతూ ఎమ్మెల్యే అరవింద బాబుకు అర్జీలను అందజేశారు. అర్జీలను అందుకున్న ఎమ్మెల్యే అరవింద్ బాబు ఆయా సమస్యలపై సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పట్టణానికి చెందిన ఓ నిరుపేద వికలాంగ వృద్ధ మహిళ ఖిఅయ్యా నాకు కాళ్ళు లేవు, ప్రస్తుతం పాత ట్రైసైకిల్ వాడుతున్నాను. నాకు కొత్త ట్రైసైకిల్ ఇప్పించాలని కోరింది. త్వరలో ఆమెకు ట్రైసైకిల్ ఇప్పిస్తానని ఎమ్మెల్యే చెప్పడంతో ఆ వృద్ధ మహిళ సంతోషంగా వెళ్ళింది. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కజొన్నకు గిట్టుబాటు ధర కల్పించాలి - రైతు సంఘం

**నకరికల్లు,మార్చి 11 ప్రభాతవార్త**

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే తెరిచి, ప్రభుత్వం ప్రకటించిన 2400 మద్దతు ధరకు, రైతు పండించిన మొత్తం పంటను కొనుగోలు చేయాలని రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి ఎం. జగ్గారావు గారికి వినతిపత్రం అందజేసారు. గోపాలరావు మాట్లాడుతూ పలనాడు జిల్లాలో దాదాపు లక్ష ఎకరాలకు పైగా మొక్కజొన్న సాగు చేయడం జరిగిందన్నారు.రైతులందరూ సన్నా చిన్నకారు రైతులు కావడంతో అధిక వడ్డీలకు ప్రైవేటు వ్యాపారుల నుండి అప్పులు తీసుకొచ్చి పంట పండించడం జరిగింది. పంట చేతికి వస్తున్న తరుణంలో ప్రభుత్వం మొక్కజొన్న కేంద్రాలు తెరవకపోవడం వల్ల, రైతులు తమ కుటుంబ అవసరాల కోసం ప్రైవేటు దళారులకు 1500 1700 మధ్య అమ్ముకోవాల్సి వస్తుందన్నారు. ఈ రకంగా దాదాపుగా క్వింటాకు 700 రూపాయలు నష్టపోతున్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు తెరచి మద్దతు ధరకు పంటను కొని రైతులను ఆదుకోనాల్సిందిగా నాయకుల గోపాలరావు విజ్ఞప్తి చేశారు.

## తిరపతి స్వామి వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదానం

**సత్తెనపల్లి, మార్చి 11, ప్రభాతవార్త**



ఏపీ కౌలు రైతు సంఘం నరసరావుపేట ఏరియా నాయకుడు మట్రం తిరపతి స్వామి 22వ వర్ధంతి ందర్భంగా సత్తెనపల్లిలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. నరసరావుపేట మండలం పమిడిపాడు గ్రామానికి చెందిన మట్రం తిరువతి స్వామి 22వ వర్ధంతి సందర్భంగా సత్తెనపల్లి కుమ్మరిపాలెం కాలనీ 17వ వార్డులోని మాతృశ్రీ మల్లబాంబ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శ్రీనివాస్. విద్యార్థి నాయకుడు కంబాల భీమేశ్వరరావు. యువజన సంఘ నాయకుడు ఆనంద్. వృద్ధా ఆశ్రం నిర్వాకులు తదితరులు పాల్గొన్నారు .

## వినుకొండ నియోజకవర్గ వైకాపా పరిశీలకునిగా బాసు లింగారెడ్డి

**సత్తెనపల్లి, మార్చి 11, ప్రభాతవార్త**



పల్నాడు జిల్లా వినుకొండ అసెంబ్లీ నియోజకవర్గ వైకాపా పరిశీలకునిగా బాసు లింగారెడ్డి నియమితులయ్యారు. ఈసందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ, తన నియామకం పట్ల పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయ కర్త గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి తదితరులకు ధన్యవాదాలు అని తెలిపారు.పార్టీ తనకిచ్చిన బాధ్యతను వినుకొండ నియోజకవర్గం మరియు సత్తెనపల్లి నియోజకవర్గం లో పార్టీ అధికారంలోకి వచ్చే వరకు నిర్విరామంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## బాలకృష్ణ వీరాభిమాని కత్తుల వెంకట నారాయణకు ఆర్థిక చేయూత

**సత్తెనపల్లి, మార్చి 11, ప్రభాతవార్త**



మాచర్ల టౌన్ నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ , నందమూరి బాలకృష్ణ వీరాభిమాని కత్తుల వెంకట నారాయణ ఇల్లు అగ్ని ప్రమాదానికి గురికావడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలుసుకొని సత్తెనపల్లి బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షుడు కాకుమాను సైదయ్య , మాచర్ల కృష్ణవేణి మరియు ఎస్వీఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ 5000 రూపాయలు,మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమరా దుర్గారావు 5000 రూపాయలు,బండ్ల బ్రహ్మం 5000 రూపాయలు వాటితో పాటుగా కాకుమాను సైదయ్య నిత్య అవసర వస్తువులు, బియ్యం ఇంకా ఇతర సరుకులు అందచేశారు.కార్యక్రమం వెల్నానంటి నరసింహారావు ,పెద్దారపు సీతయ్య పాల్గొన్నారు.

# ఆగి ఉన్న కారును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

**సత్తెనపల్లి, మార్చి 11, ప్రభాతవార్త**



సత్తెనపల్లి మండలంలోని ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి సమీపంలో బుధవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆగి ఉన్న కారును అతివేగంగా వచ్చిన పిడుగురాళ్ల ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్ ఢీకొట్టింది. కారులో ఉన్న ముగ్గురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## 'ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయిల్ దాడులు ఆపాలి'

**సత్తెనపల్లి, మార్చి 11, ప్రభాతవార్త**



అమెరికా, ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ పై చేస్తున్న దాడులను ఆపాలని. యుద్ధం పేరుతో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గ్యాస్ దారులను పెంచడం సరికాదని సిపిఎం పట్టణ కార్యదర్శి డి విమల ప్రభుత్వాన్ని విమర్శించారు. గ్యాస్ ధరల పెంపుదలకు నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక సిపిఎం కార్యాలయం నుండి తాలూకా సెంటర్ వరకు సాగింది . తాలూకా సెంటర్లో వంటావార్పు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ ధరలు పెరగడంతో కట్టెపుల్లలతో వంట చేస్తున్న మహిళ గ్యాస్ స్తంభాన్ని క్రింద వేసుకుని కూర్చొని వినూత్నమైన రీతిలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నాయకులు జడ రాజకుమార్ అధ్యక్షత వహించారు. మండల కార్యదర్శి పెండ్యాల మహేష్ మాట్లాడుతూ రష్యా ఉక్రెయిన్ యుద్ధం,ఇశ్రాయేలు పాలస్తీనాల యుద్ధం, వెనిజులా అధ్యక్షుడు మధురై ను అరెస్టు చేయడంలో కీలకంగా వ్యవహరిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నేడు ఇజ్రాయిల్ అడ్డుపెట్టుకొని ఇరాన్ పై చేస్తున్న దాడులు అత్యంత దుర్మార్గమని అన్నారు. ప్రపంచం అతలాకుతలం అవుతుందని అన్నారు. ప్రపంచం యావత్ భయభ్రాంతులకు గురై అభద్రతాభావంతో జీవించాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ యుద్ధాన్ని ప్రపంచం యావత్తు వ్యతిరేకిస్తున్నా యుద్ధాన్ని ఖండించడానికి నోరు రాని భారత ప్రధాని నరేంద్ర మోడీ గ్యాస్ ధరలో పెంచడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఇప్పటికైనా నరేంద్ర మోడీ యుద్ధం పై ప్రకటన చేయాలని,పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పెంచిన గ్యాస్ ధరలు తగ్గించే వరకు వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కట్టా శివ దుర్గారావు,గద్దె ఉమాశ్రీ,పంతంగి ప్రభాకర్, బిట్రా పానకాలు, పొట్టి సూర్యప్రకాశరావు, షేక్ సైదులు,తుమ్మల లక్ష్మి,జే స్పందన, షేక్ ఆయేషా ,అనంత వెంకటనారాయణ, జి మస్తాన్ రావు, సెగ్గెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు

**సత్తెనపల్లి, మార్చి 11, ప్రభాతవార్త**

సత్తెనపల్లిలో అంగన్వాడీ కేంద్రాలను స్టేట్ ఫుడ్ కార్పొరేషన్ సభ్యుడు కాంతారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. సుగాలి కాలనీలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కూడా పరిశీలించారు. చిన్నారులు, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# సత్తెనపల్లిలో 'బోరన్ రీబోరన్' ప్రదర్శన

**సత్తెనపల్లి, మార్చి 11, ప్రభాతవార్త**

విజయ్ బంకా ఫిలిమ్స్ బ్యానర్ పై క్రియేటివ్ డైరెక్టర్ బంకా విజయ్ దర్శకత్వంలో చిత్రీకరించిన సినిమాను సత్తెనపల్లి పట్టణంలోని శరభయ్య గుప్తా హై స్కూల్ గ్రౌండ్ ఎదురుగా ఉన్న "వారధి కేఫ్ " నందు సినిమా ప్రదర్శించారు.ఈ సినిమాలో సత్తెనపల్లి ప్రాంతానికి చెందిన కళాకారులు, విద్యా కేంద్రం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు నటించారు.

## కోటప్పకొండ తిరునాళ్ల సక్సెస్ మీట్‌లో దాతలు,

# అధికారులను సన్మానించిన ఆర్‌టీసీ అధికారులు

**నరసరావుపేట, మార్చి 11, ప్రభాతవార్త**



కోటప్పకొండ తిరుణాల సక్సెస్ మీట్‌లో అధికారులను, దాతలను ఆ శాఖ ఉన్నతాధికారులు సత్కరించారు. ఆర్‌టీసీలోని అన్నీ విభాగాల సమిష్టి కృషి ఫలితమే కోటప్పకొండ తిరునాళ్ల విజయమని డెప్యూటీ సీటీఎం కె.సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం సత్తెనపల్లి బస్టాండ్ సెంటర్‌లోని శ్రీ వాసవీ కల్యాణ మండపంలో ఆర్‌టీసీ ప్రజా రవాణా జిల్లా అధికారి టి.అజితకుమారి అధ్యక్షతన కోటప్పకొండ సక్సెస్‌మీట్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బస్సులు బ్రేక్ డౌన్ లేకుండా తిరిగినందుకు అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. అజితకుమారి మాట్లాడుతూ టీమ్ స్పిరిట్ వలన తిరునాళ్ల విజయవంతమయ్యాయని, ఎక్కడా ట్రాఫిక్ జామ్ లేకుండా బస్సులు నిర్వహించామన్నారు. ఇదే స్పిరిట్ చూపిస్తే భవిష్యత్‌లో ఇతర కార్యక్రమాల్లో కూడా విజయావకాశాలు లభిస్తాయన్నారు. గతేడాది కంటే ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా రూ.15లక్షల అధిక ఆదాయం లభించిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీశక్తి ఉచిత బస్సు పథకాన్ని సమర్థవంతంగా అమలు చేశామన్నారు. తిరునాళ్లకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. నరసరావుపేట డిపో మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గతేడాది కంటే ఈ ఏడాది డిపోకు రూ.4.5లక్షల ఆదాయం లభించిందన్నారు. తిరునాళ్లలో విధులు నిర్వహించటంలో మెరుగైన ప్రతిభ చూపించిన అధికారులు,సిబ్బందిని సన్మానించి బహుమతులు అందజేశారు.వైఎస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకుడు చిన్నాతో పాటు పలు యూనియన్ నాయకులు కోటేశ్వరరావు, చంద్రశేఖర్ మాట్లాడారు. శ్రీ దత్తా సూపర్ స్పెషల్టీ హాస్పిటల్ అధినేత డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్‌తో పాటు పలువురు దాతలను సన్మానించారు.వినుకొండ,చిలకలూరిపేట,సత్తెనపల్లి డిపోమేనేజర్లు కె.నాగేశ్వరరావు,వై.వేణు,నాగమణి,పీడీ ప్రసాదు,అకౌంట్స్ ఆఫీసర్ ఎంవీరావు,పలువురు సూపర్‌వైజర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంతరరాష్ట్ర గంజాయి ముఠా గుట్టురట్టు

పెనమలూరు మార్చి11,ప్రభాతవార్త : అంతరరాష్ట్ర గంజాయి,స్మగ్లింగ్ ముఠాను కృష్ణాజిల్లా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సుమారు 2,60,000 విలువ కలిగిన 52కేజీల గంజాయిని



పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.జిల్లావ్యాప్తంగా గంజాయి నిర్మూలనకు ఎక్కడికక్కడ పటిష్టచర్యలు చేపడుతూ జిల్లా ఎస్పీ విద్యాసాగర్నాయుడు ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా విస్తృత వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు.కృష్ణాజిల్లా పోలీసు యంత్రాంగం అందులో భాగంగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పట్టుబడిన గంజాయికేసు వివరాలను ఎస్పీ వివరించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తోట్లవల్లూరు ఎస్సై పి.కిషోర్కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు మధ్యాహ్నం 12.45గంటల సమయంలో ఏపి05సిక్యూ7969 నంబరుగల టాటా ఇండికా కారును ఆపి సోదాచేయగా పోలీసుల రాకకు కంగారుపడి కారును వెనక్కి త్రిప్పుదామని ప్రయత్నిస్తున్న సమయంలో వెంటనే ఎస్సై సిబ్బందితో కలసి కారు నిలిపివేసి తనిఖీ చేయగా కారులో 52కేజీల గంజాయి లభ్యమైందని తెలిపారు.రవాణాకు ఉపయోగించిన కారును రవాణాకు పాల్పడుతున్న నిందితులను వారివద్ద ఉన్న మూడు స్మార్ట్ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అరెస్టయిన నిందితుల వివరాలు వివరిస్తూ ఈ ముఠాలో కీలక సభ్యుడయిన మనబోటి ఈశ్వరప్రసాద్(40)గ్రామస్థుడు.గతంలో ప్రకాశంజిల్లా టంగుటూరు విజయవాడ పటమట పోలీస్స్టేషన్ లలో గంజాయి కేసుల్లో అరెస్టయి జైలు జీవితం అనుభవించిన పాతనేరస్థుడు అని తెలిపారు.తమిళనాడుకు చెందిన దురైమోహనకుమార్(45) దిండిగల్లో టీషాపు నడిపేవాడని ఆర్థిక ఇబ్బందుల వలన గంజాయి విక్రయాలకు అలవాటుపడ్డాడని తెలిపారు. గతంలో చెన్నై పోలీసులకు 60కేజీల గంజాయితో చిక్కి జైలు జీవితం అనుభవించాడని తెలిపారు.విశాఖపట్నంజిల్లా వడ్డాది మాడుగుల మండలానికి చెందిన అల్లాఅమీన్(39)ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి సప్లయర్లు,కొనుగోలుదారుల మధ్య మధ్యవర్తిగా వ్యవహరిస్తూ రవాణాకు వాహనాలను ఏర్పాటు చేస్తూంటాడని గంజాయితో చెన్నై పోలీసులకు దొరకడంతో జైలుకువెళ్ళారని తెలిపారు.నిందితులు ముగ్గురూ గతంలో చెన్నై సెంట్రల్ జైలులో ఉన్నప్పుడు పరిచయం స్నేహంగా మారింది.విశాఖ ఏజెన్సీకి చెందిన బాబూరావు వద్ద కేజీ రూ2,500 చొప్పున 50కేజీల గంజాయి కోసం ఒప్పందం చేసుకున్నారు.ఇందుకోసం మోహన్కుమార్ లక్ష రూపాయలు ఈశ్వరప్రసాద్కు పంపగా ఫోన్పే ద్వారా బాబూరావుకు చెల్లించారు.గంజాయి తరలించేందుకు అమీన్ద్వారా 40,000కు పాత టాటా ఇండికా కారును కొనుగోలు చేసారు.పోలీసులనిఘా తప్పించుకోవడానికి నేషనల్ హైవేలపై వెళ్ళకుండా కేవలం గ్రామీణ ప్రాంత రోడ్ల ద్వారా ప్రయాణం చేయాలని నిర్ణయించుకున్నారు.ఫోన్లు స్విచ్ఆఫ్ చేసి మరీ గంజాయిని తరలిస్తుండగా పోలీసులు చాకచక్యంగా పటుకున్నారని విధులలో ఉన్న పోలీసు సిబ్బందిని అభినందించారు.యువత భవిష్యత్తును నిర్వీర్యం చేస్తున్న గంజాయి,మాదకద్రవ్యాలు,మత్తుపదార్థాల వినియోగం గానీ రవాణాలను గాని జిల్లాలో ఎక్కడా జరగనివ్వకుండా పటిష్టచర్యలు చేపడుతున్నామని తెలిపారు.గంజాయికి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే ఈగల్టీం 1972 హెల్ప్లైన్ నెంబరుకు సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.పక్కాప్లాన్తో ధైర్యసాహసాలతో విధులు నిర్వహించిన పమిడిముక్కల సిఐ వై.చిట్టిబాబు,తోట్లవల్లూరు ఎస్సై పి.కిషోర్,జె.నాగకృష్ణ,ఏ.సురేష్,రామాంజనేయులు,జి.రాజేష్,బి.సాయిపవన్కుమార్,జి.రామకృష్ణలన ు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీఅడ్మిన్ వి.వి.నాయుడు, అడిషనల్ ఎస్పీ ఏ.ఆర్ బి.సత్యనారాయణ,గుడివాడ ఇంఛార్జ్ డిఎస్పి సిహెచ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమస్యల పరిష్కారమే అజెండాగా జన్ సున్వాయ్

### - రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్పర్సన్ రాయపాటి శైలజ

విజయవాడతూర్పు, మార్చి 11 (ప్రభాతవార్త) :అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జాతీయ మహిళా కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ నెల 9 నుంచి 13వ తేదీ వరకు రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల్లో జన్ సున్వాయ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ పేర్కొన్నారు. విజయవాడలోని గోపాల్ రెడ్డి రోడ్డులోని జల వనరుల నిర్వహణ, సమగ్ర రైతు శిక్షణ కేంద్రంలో బుధవారం ఉమ్మడి కృష్ణాజిల్లా (ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు) నుంచి వచ్చిన మహిళల ఫిర్యాదుల విచారణతో పాటు కొత్త ఫిర్యాదులను స్వీకరించి విచారించారు. ప్రతి జిల్లాలో మహిళా సమస్యలపై జన్ సున్వాయ్ కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంటామన్నారు. విచారణ అధికారుల పనితీరుపై బాధితులు అసంతృప్తి చెందితే వారి స్థానంలో మరో అధికారిని నియమించాలని జిల్లా ఎస్పీలకు సూచిస్తామన్నారు. మహిళా జన్ సున్వాయ్ లో ఎక్కువగా గృహహింస, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు, మోసపూరిత వివాహాలు, డొమెస్టిక్ వైలెన్స్, వంటి కేసులు ఎక్కువగా మహిళా కమిషన్ దృష్టికి వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ పూజిత, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్టు డైరెక్టర్ షేక్ రుక్సానా సుల్తానా బేగం, డిపిఓ జ్యోతి, ఏసీపీలు వెంకటేశ్వరరావు, ప్రసాదరావు,దుర్గారావులు పాల్గొన్నారు

## ప్యాంక్రియాస్ వ్యాధిగ్రస్తుడికి ఎల్వోసి మంజూరు

తిరువూరు, మార్చి 11, ప్రభాతవార్త :ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు నియోజకవర్గం తిరువూరు పట్టణంలో 5వార్డుకు చెందిన గోనెలా రామకృష్ణ కుమారుడు హేమంత్ ప్యాంక్రియాస్ (క్లోమగ్రంథి) వ్యాధితో ఆసుపత్రిలో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందితో ఉన్న వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుని సంప్రదించగా వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.3,25,000/-లు ఎల్.వో.సి మంజూరు చేయించడమైనది. ఆరోగ్య పరిస్థితి బాగోలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న మాకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకి రుణపడి ఉంటామని లబ్ధిదారుని తండ్రి రామకృష్ణ తెలిపారు. ఆపరేషన్ నిమిత్తం రూ.3,25,000/-లు ఎల్.వో.సి మంజూరు చేసిన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మరియు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తిరువూరు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## విపత్తుల సమయంలో జాగ్రత్తలపై విద్యార్థులకు ఎన్.టి.ఆర్.ఎఫ్. శిక్షణ

విజయవాడ తూర్పు, మార్చి 11 (ప్రభాతవార్త) : అగ్నిప్రమాదాలు, వరదలు, భూకంపాలు వంటి విపత్తుల సమయంలో తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి విజయవాడలోని ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జాతీయ విపత్తుల ప్రతిస్పందన దళం (ఎన్.డి.ఆర్.ఎఫ్) ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారంనాడు నిర్వహించారు. అత్యవసర పరిస్థితులలో సిపిఆర్ చేయడం, గాయాల సమయంలో రక్తస్రావాన్ని ఆపడం, ప్రథమ చికిత్స ఎలా అందించాలి అనే విషయాలను ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందం వివరించారు. విజయవాడ ఆర్డీఓ టి.వి.సతీష్, ఎన్.డి.ఆర్.ఎఫ్ టీం కమాండర్ భూపేంద్ర కుమార్, యువజన సంక్షేమ అధికారి డాక్టర్ రమేష్, ఎస్.ఆర్.ఆర్.సి.వి.ఆర్.కళాశాల, కె.బి.ఎన్. కళాశాల, విజయ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మాంటిస్సోరి కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రముగ్ధులను చేసిన

## రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ అనుభవం

విజయవాడ, మార్చి 11, ప్రభాతవార్త : లివింగ్ ఇట్ లార్జ్ సిద్ధాంతాన్ని సంబరం చేస్తూ, సీగ్రామ్ రాయల్ స్టాగ్ ఎంతో ఊహించిన రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ నాలుగవ ఎడిషన్ను ఈ నెల 7న వైజాగ్ ఇందిరా ప్రియదర్శిని స్టేడియంకు తెచ్చింది. ఈ ఏడాది రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ ఉత్తమమైన సంగీతం, గేమింగ్ ఎంటర్టైన్మెంట్ రెండిటి మిశ్రమాన్ని లీనమయ్యే స్థాయిని పెంచింది. భారతదేశంలో అత్యంత సెలబ్రిటీ కళాకారులు చేసిన ప్రదర్శనలకు వేలాది మంది ఈ తరం జనరేషన్ లార్జ్ వినసొంపైన సంగీతం, దృశ్యాలు, స్పష్టమైన స్ఫూర్తి శక్తివంతమైన ప్రదర్శనను అందించిందని పెర్నాడ్ రికార్డ్ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ దేబాశ్రీ దాస్ గుప్తా అన్నారు.

## మాన్యవర్ మోహే మేడ్ ఫర్ ఈచ్ అదర్తో విరోష్ ఫినామినా

అమరావతి, మార్చి 11, ప్రభాతవార్త : భారతదేశపు అత్యుత్తమ వివాహ ఫ్యాషన్ బ్రాండ్ 'మాన్యవర్ మోహే' రష్మిక మందన, విజయ్ దేవరకొండలను తన నూతన వాణిజ్య ప్రచార చిత్రం మేడ్ ఫర్ ఈచ్ అదర్కు బ్రాండ్ అంబాసిడర్లుగా నియమించుకుంది. ఈ జంట ఎవరూ కాదనలేనని కెమిస్ట్రీతో ఇద్దరం ఒకే రకమైన దుస్తులు వేసుకుందాం అనుకున్నాం కదా కానీ ఇవేం దుస్తులు ధరించావు అనే మొదటి చమత్కారమైన షాట్ను రష్మిక పేల్చడంతో విజయ్ స్పందిస్తూ నీ హీరో ఇంప్రెస్ చేస్తున్నాడు ! అవును కదా.. అంటూ అంతే మనోహరమైన సమాధానాన్ని ఇస్తాడు. విజయ్ మాన్యవర్ ఇండో వెస్టర్న్ శైలి దుస్తుల్లో, రష్మిక మోహే లెహంగాలో మెరిసిపోయారు. సోషల్ మీడియాలో బలమైన 360 డిగ్రీల ప్రచారం ద్వారా విస్తరించనుంది.

## నేటి నుండి హెచ్. పి.వి టీకాలు ప్రారంభం

పెదనందిపాడు మార్చి 11 (ప్రభాతవార్త): 14 సంవత్సరాలు నిండిన బాలికలకు హెచ్.పి.వి టీకాలు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి వారి ఆదేశాల ప్రకారం,14 సంవత్సరాలు నిండిన బాలికల కు భవిష్యత్తు లో గర్భాశయ ముఖ కాన్సర్ నుండి (01.3.2011 నుండి 10.3.2012 మధ్య జన్మించిన బాలికలు) రక్షణ పొందెందుకు ఉచితంగా బీశిజు టీకా ( సింగిల్ డోస్ ) గురువారం నుండి మూడు నెలలవరకు, పెదనందిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వేయబడును అని వైద్యాధికారి ఎస్. నందకుమార్ తెలిపారు. హెచ్.పి.వి టీకా కార్యక్రమం గురువారం ఉదయం 10. గంటలకు ప్రారంభించనున్నట్లు వారు పేర్కొన్నారు. మండలం లోని అన్ని గ్రామాల్లో ఉన్న అర్హులైన బాలికలకు అందరికి ఈ మూడు నెలల కాలం లో ఉచితంగా హెచ్. పి.వి టీకా చేయబడును అని పేర్కొన్నారు.

## ఒకరికొక న్యాయం మరొకరు ఇంకొక న్యాయమా?

### - రెవెన్యూ ఉద్యోగుల ఆవేదన

తెనాలి, మార్చి 11 (ప్రభాతవార్త_) : గుంటూరు జిల్లాలో రెవెన్యూ డిపార్టుమెంట్లో గత కొన్నేళ్ళుగా వీఆర్వోలుగా పని చేస్తున్న వారికి రెవెన్యూ డిపార్టుమెంట్లో జీవో ఎంఎస్ నెంబర్ 154ద్వారా 88మందికి విఆర్ఓ నుండి ఆఫీస్ సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పించారు. అయితే సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పించారు. అయితే సీనియర్ సహాయకులుగా పదోన్నతి పొందిన వారు రెండేళ్ళలోపు ప్రభుత్వం నిర్వహించే డిపార్మెంటల్ టెస్ట్లో అర్హత సాధించాలి కానీ రా ష్ట్ర ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా 2024లో నిర్వహించాల్సి న డిపార్మెంట్ పరీక్షలు అనివార్య కారణాలవల్ల నిర్వహించలేకపోయింది. ఇందుమూలంగా 2021లో ప్రభుత్వం ఇచ్చిన జీవో ఎంఎస్ నెంబర్ 154ప్రకారం పదోన్నతి పొందిన వారు 88మంది ఉండగా వారిలో 43మందికి రివర్షన్ ఉత్తర్వులు జారీ చేవారు. నూటయాభై నాలుగు జీవో ప్రకారం పదోన్నతుల్లో వీఆర్వో నుండి పదోన్నతి పొందే వారికి 40శాతం, జూనియర్ సహాయకులు నుండి పదోన్నతి పొందే వారికి 60శాతం అమలు చేయాల్సి ఉంది. కానీ 2023లో ఇటువంటి జీవో లేకుండా 32మంది వీఆర్వోలోకి యాడక్ సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పించారు. ప్రభుత్వం ఎటువంటి ఉత్తమ లేకుండా పదోన్నతి పొందిన వారిని అలాగే ఉంచి ప్రభుత్వం ఇచ్చిన జీవో మేరకు పదోన్నతి పొందిన వారిని తిరిగి రివర్స్ చేయడం ఎంత వరకు సమంజసమని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరిలో కొంత మందికి మాత్రమే రివర్స్ ఉత్తర్వులు ఇచ్చారని, మిగిలిన వారిని ఉద్యోగ ఉన్నతిలోనే కొనసాగిస్తున్నారని ఇది ఎంత వరకు సమంజసమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకరి ఒక న్యాయం మరొకరికి ఒక న్యాయమా అంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం నిర్వహించాల్సి న డిపార్టుమెంట్ టెస్ట్ తిరిగి నిర్వహించే వరకు పదోన్నతి పొందిన వీఆర్వోలను సీనియర్ సహాయం కొనసాగించాలని వారు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. లేని పక్షంలో దీనిపై కోర్టును కూడా ఆశ్రయిస్తామని పేర్కొంటున్నారు.

## వ్యవసాయమార్కెట్ కమిటి పాలకవర్గం ప్రమాణస్వీకారం:

తెనాలి టౌన్ మార్చి11(ప్రభాతవార్త): మార్చి 21వ తేదీన జరగనున్న తెనాలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కూటమి పార్టీల నాయకులు కోరారు.తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు,రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్,తెనాలి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆశీస్సులతో, తెనాలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా తోట దుర్గాప్రసాద్, వైస్ చైర్మన్గా పాలడుగు సురేంద్ర బాధ్యతలు స్వీకరించనున్నారు. వారితో పాటు కమిటీ సభ్యులుగా జెట్టి వెంకటేశ్వరరావు,విష్ణు మొలకల శివనాగలక్ష్మి , కొల్లిపర రజని,పొలిసెట్టి ఝాన్సీ లక్ష్మి ,షేక్ మల్లిక, మేకల చిట్టిబాబు,కొత్తపల్లి యోగానంద కిశోర్,విప్పల రమేష్ రెడ్డి,ఆవుల శైలజ, గుమ్మడిదల సుబ్బారావు, అమ్మినేని శివపార్వతి,కుంబా విజయదుర్గ,యనమల అనిత సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా తెనాలి శివాజీ చౌక్ నుండి భారీ ర్యాలీగా బయలుదేరి పట్టణంలోని మార్కెట్ యార్డ్ చేరుకొని ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించనున్నారు.కాబట్టి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, రైతులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో తెనాలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖుర్దుస్,దుగ్గిరాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి,జనసేన పార్టీ నాయకులు బండి చైతన్య ,విష్ణుమొలకల శ్రీనివాసరావు,కొల్లిపర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గర్భాశయ కాన్సర్ నివారణ కోసమే హెచ్ పివి టీకా

### :జిల్లా ఉప వైద్య ఆరోగ్యాధికారి

తెనాలి రూరల్ మార్చి11(ప్రభాతవార్త): గర్భాశయముఖ క్యాన్సర్ నివారణకు ఉచిత హెచ్పివి టీకా కార్యక్రమాన్ని,తెనాలి మండలం సంగంజాగర్లమూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు తెనాలి ఉపజిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ , డాక్టర్ షేక్ హనీఫ్, డాక్టర్ రమావత్ శ్రీలతా భాయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.హెచ్పివి ( హ్యూమన్ పాపిల్లోమాన్ వైరస్ ) టీకా : ఈ టీకా మహిళలను గర్భాశయ ముఖ క్యాన్సర్ నుండి రక్షి చించడానికి ఇవ్వ బడుతుంది. గర్భాశయ ముఖ కాన్సర్ భారత్ దేశములో మహిళ లో రెండవ అత్యంత సాధారణ కేన్సర్.హెచ్పివి ఒక వైరస్.కొన్ని రకాల వైరస్ ముఖ్యముగా హెచ్పివి 16, మరియు హెచ్పివి18 ఎక్కువ కేసులకు కారణం.ఈ టీకాను 14 సం++ రాలు పూర్తి చేసి 15 సం++ రాలు పూర్తికాని అమ్మాయిలకు ఇవ్వాలి.ఈ వాక్సిన్ అన్ని ప్రాథమిక మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో కలదు..ఇంజక్షన్ ఇచ్చిన చోట నొప్పి,ఎర్రదనం,వాపు, తేలికపాటి జ్వరం వంటి లక్షణాలు కనిపించవచ్చు. ఇవి సాధారణముగా 23 రోజులులో తగ్గిపోతాయి. టీకా ఇచ్చిన తరువాత ప్రతి అమ్మాయిని కనీసం 30 నిముషాలు పరిశీలనలో ఉంచాలి.ఈ టీకా సురక్షి తమైనది, ప్రభావవంతమైనది మరియు భవిష్యత్తు లో గర్భాశయ ముఖ కాన్సర్ ను నివారించడానికి కీలక మైనది. కావున తల్లితండ్రులు తమ అమ్మాయిలకి తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రం ఇచ్చి ఈ టీకాను ఇప్పించ వలసినదిగా తెనాలి డివిజన్ ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ ఈరుగులఅన్నపూర్ణ తెలియజేశారు.

## మాజీ మంత్రి రావెలకు

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ నేతలు..

వట్టిచెరుకూరు, మార్చి11, ప్రభాతవార్త : మాజీ మంత్రి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగుజాడలలో జాతిని ముందుకు నడిపిస్తున్న అంబేద్కర్ వాది, అభినవ అంబేద్కర్, మాన్యశ్రీ కాన్షీరామ్ ప్రియ శిష్యులు, మానవతావాది, స్నేహశీలి, దళితజాతి అభివృద్ధికి కంకణం కట్టుకున్న మహర్షి రావెల కిషోర్ బాబు జన్మదినం సందర్భంగా ఎమ్మార్పీఎస్ నేతలు బుధవారం ఆయన స్వగృహంలో కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నేతలు మాట్లాడుతూ..మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మాన్యశ్రీ బ్రహ్మయ్య మాదిగ, మరియు బ్రహ్మన్న సైన్యం తరుపున మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు పుట్టినరోజు సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అభ్యున్నతికి విశేష కృషి చేసినట్లు వివరించారు. గ్రామాలలో సీసీ రోడ్లు, డ్రైన్లు, వాటర్ ట్యాంకులు, సంక్షేమ హాస్టల్స్, కమ్యూనిటీ హాళ్లు, వైద్యశాలలు, టిట్కో గృహాల నిర్మాణానికి వేలకోట్లు రూపాయలు ప్రభుత్వ ధనాన్ని వెచ్చించి నిర్మించి అభివృధి చేసిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. ఆయన మంత్రిగా పనిచేసిన సమయంలో చేసిన అభివృద్ధి పనులు గురించి గ్రామాలలో ఇప్పటికీ ప్రజల నోట అభివృద్ధి మాటలు వినపడుతూనే ఉన్నాయని చెప్పారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో రూ.2500 కోట్లకు పైగా నిధులు వెచ్చించి గ్రామాలలో పలు అభివృధి పనులు చేసినట్లు గుర్తుచేశారు. మాదిగ జాతి అభివృద్ధికి 25వ నెంబర్ జీవో (సంక్షేమ నిధుల సమీకరణ)ను తీసుకువచ్చిన ఘనులని ఉద్ఘాటించారు. జాతి అభివృద్ధికి సహాయ, సహకారాలు, సలహాలు, సూచనలు చేస్తూ ఎల్లవేళల జాతికి అందుబాటులో ఉంటూ తమవంతు పాత్రను పోషిస్తూ ముందుకు సాగుతున్న ఆత్మీయులు రావెల అని పేర్కొన్నారు. రావెల నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్లు ఏటుకూరి విజయ్ కుమార్ మాదిగ, మానికొండ శ్రీధర్ మాదిగ, కత్తుల క్రాంతి మాదిగ, రాష్ట్ర మహిళా నేతలు లంకా బుజ్జమ్మ మాదిగ, నల్లూరి చంద్రలీల, రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ చిలువూరి నాగరాజు మాదిగ, జిల్లా ఇంచార్జి కొమరాల శ్రీనివాస్ మాదిగ, గురజాల నియోజకవర్గ అధ్యక్షులు పేరుపోగు సైదులు మాదిగ, బీసీ నాయకులు ముప్పా సూర్య నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలు నెలవారీ సమావేశాలు నిర్వహించుకోవాలి

కొల్లిపర, మార్చి 11, ప్రభాతవార్త:మండలంలోని డ్వాక్రా మహిళలు ప్రతి నెలా సమావేశాలు నిర్వహించుకోవాలని ఎపిఎం రమాదేవి అన్నారు.బుధవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమీక్షా సమావేశం జరిగింది.స్వయం సహాయక సంఘాల సభ్యులకు తగిన సూచనలు,సలహాలిచ్చారు.ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ సమావేశాల నిర్వహణ ద్వారా సంఘాలు బలోపేతమవుతాయని చెప్పారు.స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆదాయం అభివృద్ధి చేసుకునే విధంగా అవసరమైన రుణాలను బ్యాంకుల నుంచి పొందాలన్నారు.సక్రమంగా పొదుపు చేయకపోతే డ్వాక్రా మహిళలు నష్టపోవాల్సి వస్తుందని తెలిపారు.బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సరైన సమయంలో చెల్లించాలని రమాదేవి చెప్పారు.ఈ సమావేశంలో సిసిలు బుజ్జిబాబు,ప్రమీలాదేవి,విజయకుమార్,టి.మధు,ఎంఎస్ఎ సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే చర్యలు

కొల్లిపర, మార్చి 11, ప్రభాతవార్త:కొల్లిపర శివారులోని బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఎన్సి ప్రసాద్ స్పష్టం చేశారు.బుధవారం మద్యం సేవిస్తున్న వారిని అదుపులోకి తీసుకుని చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఎన్సి ప్రసాద్ మాట్లాడుతూ మద్యం సేవించడం వలన రోడ్డు మీద వెళ్ళే ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు.మద్యం తాగి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు.

## నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలి

కొల్లిపర,మార్చి 11, ప్రభాతవార్త:మండలంలో నూరు శాతం ఇంటి పన్నులను వసూలు చేయాలని ఎంపిడివో విజయలక్ష్మి ఆదేశించారు.బుధవారం మండలంలోని కొల్లిపర,వల్లభాపురం,మున్నంగి గ్రామాలలో డిప్యూటీ ఎంపిడివో భార్గవ్తో కలిసి పంచాయతీ సిబ్బందితో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.ఆన్లైన్ ద్వారా ఇంటి పన్నులు చెల్లిస్తే సంబంధిత గృహ యజమానికి పంచాయతీ సిబ్బంది విధిగా రశీదు ఇవ్వాలని చెప్పారు.గృహ యజమానులు ఇంటి పన్నులను నిర్ణీత సమయంలో చెల్లించకపోతే 5 శాతం నుండి 20 శాతం వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని విజయలక్ష్మి వెల్లడించారు.ఇప్పటి వరకు మండలంలో 80 శాతం ఇంటి పన్నులను వసూలు చేసినట్లు ఆమె తెలిపారు.ఇంటి పన్నుల వసూళ్ళ వ్యవహారంలో పంచాయతీ సిబ్బంది ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని

## పాత మంగళగిరి సీతారామ స్వామి వారి ద్వితీయ పుష్కరోత్సవాలు

### - 12,13,14 తేదీల్లో ఉత్సవాల నిర్వహణ

మంగళగిరి, మార్చి 11, ప్రభాతవార్త :పాత మంగళగిరి శ్రీ సీతారామస్వామి వారి ద్వితీయ పుష్కరోత్సవ ప్రయుక్త మహా కుంభాభిషేక ఉత్సవాలు ఈ నెల 12,13,14 తేదీల్లో నిర్వహించనున్నట్లు జిదుగు వెంకట నారాయణ తెలిపారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం సీతారామ స్వామి ఆలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పాత మంగళగిరిలో శ్రీ సీతారామ స్వామి దేవస్థానం నాలుగు శతాబ్దాల నుంచి ఎంతో విశిష్టత సంతరించుకుందని తెలిపారు. గత 24 సంవత్సరాల నుంచి సీతారామస్వామి వారు పూజలు అందుకుంటున్నారని ఆలయం తిరిగి సర్వాంగ సుందరంగా



ముస్తాబైందని పేర్కొన్నారు. సూర్యదేవర సుధీర్, సుధా శ్రీ దంపతులు రూ. కోటిన్నర సొంత ఖర్చులతో కేరళ మోడల్ లో పడమర, తూర్పు వైపు ఫ్లోరింగ్ నిర్మాణంతో పాటు మొక్కల పెంపకం చేశారని తెలిపారు. కళ్యాణ మండప నిర్మాణం, ఆలయంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. తాపడంతో స్వామి వారికి బంగారు కిరీటాలు చేయించారని తెలిపారు. 14 వ తేదీన 10 గంటల 40 నిమిషాలకు కళ్యాణ మండప ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని వివరించారు. సీతారామ స్వామి ఆలయం నుండి ఏ కార్యక్రమం చేపట్టినా అది విజయవంతం అవుతుంది అనే భావన అన్ని రాజకీయ పార్టీలు నాయకులతోపాటు ప్రజల్లో ఉందని ఈ నేపథ్యంలో కార్యక్రమాలు ఇక్కడి నుంచి ప్రారంభిస్తుంటారని తెలిపారు. నంబూరి వంశీకృష్ణమాచార్యులు మాట్లాడుతూ, 12 13 14 తేదీల్లో జరగనున్న శ్రీ సీతారామ స్వామి వారి పుష్కరోత్సవాలను భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 14వ తేదీన మహా కుంభాభిషేకం కార్యక్రమం తో పాటు కళ్యాణ మండప ప్రారంభోత్సవం జరగనుందని తెలిపారు. భక్తులందరూ విచ్చేసి రామచంద్రుని అనుగ్రహం పొందాలని కోరారు. ఆలయాన్ని అంగరంగ వైభవంగా కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసిన సూర్యదేవర సుధీర్, సుధా శ్రీ దంపతులకు ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యదేవర సుధీర్, సుధా శ్రీ, దంపతులు, ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్ఎం చైతన్య స్కూల్లో సావిత్రిబాయి పూలే వర్ధంతి సభ

మంగళగిరి, మార్చి 11, ప్రభాతవార్త:మంగళగిరి ద్వారకా నగర్ లోని ఎస్ఎల్ఎం చైతన్య స్కూల్లో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ప్రత్యేక సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిందే బాలకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సభలో సర్వేజనా సుఖినోభవంతు కన్వీనర్ రేఖా కృష్ణార్జునరావు, అఖిల



భారత శరీర, అవయవ దాతల సంఘం గుంటూరు జిల్లా కన్వీనర్ కొండవీటి నర్మద, నిర్మల ఫార్మసీ కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రేఖా నరేష్ బాబు, ఆత్మకూరు ప్రాథమిక పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సి హెచ్ జార్జ్, మాస్టర్ రేఖా నిత్విక్ గౌతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ రేఖా నిత్విక్ గౌతమ్ విద్యార్థులతో మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్య అభివృద్ధికి చేసిన సేవలను వివరించాడు. అలాగే మహనీయుల మంచి మాటలు, స్ఫూర్తిదాయక సందేశాలను విద్యార్థులతో పంచుకొని వారిలో విద్యపై ఆసక్తి, మంచి లక్ష్యాలు ఏర్పరచుకోవాలనే భావనను పెంపొందించారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికే అదాలత్

### - జస్టిస్ యన్.విక్టర్ ఇమ్మానుయేలు

పొన్నూరు, మార్చి 11,ప్రభాతవార్త: విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకే సీజీఆర్ఫ్(వినియోగదారుల ఫిర్యాదు పరిష్కార వేదిక) ఆవిర్భవించినట్లు వేదిక అధ్యక్షులు జస్టిస్ యన్.విక్టర్ ఇమ్మానుయేలు చెప్పారు. ఈ వేదిక 2020సంవత్సరంలో సామాన్య ప్రజల విద్యుత్ సమస్యల పరిష్కారానికే స్థాపించినట్లు చెప్పారు. ఈ అదాలత్ కార్యక్రమం



వినియోగదారులకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ వేదిక కార్యాలయం గుణదలలో ఉందన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి సామాన్యప్రజలు గుణదల రావడానికి వ్యయప్రయాసలతో ఇబ్బంది పడతారనే ఉద్దేశంతోనే ప్రతి నెలా ఆరేడు చోట్ల ఈ అదాలత్లను ఏర్పాటు చేసి ఎంతో మంది సామాన్య, మధ్య తరగతి ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. అధికారులు కూడా ఈ సదస్సుల ద్వారా సమస్యలను పరిష్కరించేందుకు ముందుకు వస్తున్నారన్నారు. ఇప్పటి వరకు సుమారు 280దాక కేసులను పరిష్కరించి వినియోగదారులకు లబ్ది చేకూరేలా చేశామన్నారు. విద్యుత్శాఖలో సిబ్బంది తక్కువ ఉండడం వల్ల వారు కూడా సమస్యలను పరిష్కరించేందుకు కష్టతరమవుతుందన్నారు. అయినప్పటికీ ఆ శాఖలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి బాధ్యతతో పనిచేస్తూ సమస్యలను వీలైనంత మేరకు పరిష్కరిస్తున్నారన్నారు. వారికి వేదిక తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ వేదిక ఉందన్న విషయాన్ని వినియోగదారులు కూడా గుర్తించి వేదిక ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. పట్టణంలోని సాయినగర్లోని గౌరీ శంకర పంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమంలో పలు సమస్యలకు పరిష్కారాన్ని చూపించారు. మీటరు రీడింగ్ ఎక్కువగా వస్తుందని.......బిల్లలు సరిగా రావడంలేదని,.......నెలకో విధంగా విద్యుత్ బిల్లులు వస్తున్నాయని.....పలు సమస్యలను అదాలత్ దృష్టికి తెచ్చారు. జస్టిస్ విక్టర్ ఇమ్మానుయేలు వినియోగదారుల సమస్యలను సావధానంగా విని అధికారుల సమక్షంలో పరిష్కారానికి చొరవ చూపారు. దీంతో వినియోగదారులు అదాలత్లో పాల్గొన్న జస్టిస్ విక్టర్ ఇమ్మానుయేలు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. వేదికలో స్వతంత్ర సభ్యురాలు ఎ.సునీత, సాంకేతిక సభ్యుడు కృష్ణనాయక్, ఫైనాన్స్ సభ్యుడు కృష్ణ, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ రామిరెడ్డి పాల్గొన్నారు. వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఇంచార్జి ఎడిఇ బి.అశోక్కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ క్కల సత్యనారాయణ, ఎఈ ఆర్.వి.శంకరరావు పొన్నూరు సబ్డివిజన్ పరిధిలోని ఎఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

## యుద్ధం ఆపాలి.....బాధితులను ఆదుకోవాలి

పొన్నూరు, మార్చి 11,ప్రభాతవార్త: పశ్చిమాసియా, ఇరాన్లో జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో వేలకొద్ది మరణాలు సంభవిస్తున్నాయని....అనేక మంది శరణార్థులు ఏర్పాడుతున్నారని.....గల్ఫ్ దేశాల్లో భారతీయులు సుమారు కోటి మందికిపైగా ఉండగా రెండు తెలుగు రాష్ట్రాలకు చెందినవారు సుమారు 30లక్షల మందికి వరకూ ఉన్నారని నాయకులు తెలిపారు. గల్ఫ్ దేశాల్లో ఏర్పడ్డ యుద్ధ వాతావరణంలో మన భారతీయుల ప్రాణాలతో పాటు అక్కడ మహిళలు, పిల్లలు మరణించడం,తీవ్రంగా గాయాలు పాలవడం జరుగుతుందన్నారు.




ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండాలంటే తక్షణమే యుద్ధాన్ని ఆపాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. పొన్నూరు ఐలాండ్ సెంటర్లో యుద్ధం ఆపాలంటూ శాంతి ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలమహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు, జైభీం సమూహం సభ్యులు ఎద్దు రత్నరాజు, మాకాని రమేష్, ఆరేటి రామారావు, షేక్ బాజి, యడ్ల వందనం, బాష తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ సభ్యత్వం నమోదు..

వట్టిచెరుకూరు, మార్చి11, ప్రభాతవార్త : మెంబర్షిప్ టు లీడర్షిప్ నినాదంతో జనసేన పార్టీ మూడో విడత సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించిందని జనసేన పార్టీ సెంట్రల్ సభ్యత్వ మానిటరింగ్ నాయకులు చందు సాంబశివరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని మేజర్ పంచాయతీ ముట్లూరు గ్రామంలో బుధవారం జోరుగా జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ సెంట్రల్ సభ్యత్వ మోనిటరింగ్ నాయకులు, విశ్రాంత సైంటిస్ట్ చందు సాంబశివరావు హాజరై మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు పార్టీ నిర్వహించిన రెండు విడుతల్లో 13 లక్షలకు పైగా సభ్యత్వాలు నమోదు అయినట్లు తెలిపారు. ప్రస్తుతం మూడో విడత పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గత మాసంలో ప్రారంభించినట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మూడో విడతలో ఇప్పటివరకు లక్ష పదివేల సభ్యత్వాలు జరిగినట్లు చెప్పారు.

